24.09_Thur-Tharanam 1-8.qxd 9/23/2024 6:25 PM Page 1




www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

మంగళవారం సెప్టెంబర్ 24, 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం - వర్ష ఋతువుభాద్రపద మాసం - బహుళ పక్షం
తిథి:సప్తమి సా6.04 వారం:మంగళవారం(భౌమ్యవాసరే)నక్షత్రం:మృగశిర తె3.50 దుర్ముహూర్తము:ఉ 8.16 - 9.04 మరల రా10.41 - 11.29అమృతకాలం:రా7.15 - 8.49రాహుకాలం:మ3.00 - 4.30
యమగండ/కేతుకాలం:ఉ9.00 - 10.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 09 సంచిక : 23 వైఎస్ఆర్/కడప | మంగళవారం, 24 సెప్టెంబర్ 2024 | ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి | పేజీలు :08 | వెల: రూ. 4.00

Vol : 09 Issue : 23 YSR/KADAPA | Tuesday, 24 September 2024 | Editor. Neelam .Anjaneya Reddy | Pages:08 | Rs. 4.00

# శ్రీవారి లడ్డూ ప్రసాదం.. ఇకపై ఎలాంటి అనుమానాలు వద్దు

**తితిదే**



తిరుమల: సెప్టెంబర్ 23. (తరణం బ్యూరో) శ్రీవారి ఆలయంలో జరిగిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా శాంతి హోమం చేసినట్లు తితిదే ఈవో శ్యామలరావు తెలిపారు. ఆలయంలో శాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ నిర్వహించారు.ఈ కార్యక్రమాల అనంతరం ఈవో, ఆలయ అర్చకులు మీడియాతో మాట్లాడారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేసినట్లు ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు తెలిపారు. స్వామి వారికి మహా నైవేద్యం పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రసాదాల తయారీ కేంద్రాల్లో ప్రోక్షణ చేస్తున్నామన్నారు. దోషం కలిగిందన్న భావన లేకుండా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. చివరిగా పూర్ణాహుతి కార్యక్రమంతో అన్ని దోషాలు తొలగుతాయని తెలిపారు. భక్తులెవరూ ఆందోళన చెందవద్దన్నారు.''ఇటీవల జరిగిన దోషాలు తొలగిపోవాలని శాంతి హోమం చేశాం. పవిత్రోత్సవాలకు ముందే నెయ్యి మార్చేశాం. లడ్డూ ప్రసాదం విషయంలో ఇకపై ఎలాంటి అనుమానాలొద్దు. పవిత్రోత్సవాల ముందు జరిగిన దోషం.. పవిత్రోత్సవాలతో పోయింది. మార్చిన నెయ్యితోనే ఆ తర్వాత ప్రసాదాలు తయారుచేశాం. తెలిసీ తెలియక జరిగిన దోషాలు శాంతిహోమం, ప్రోక్షణతో తొలగుతాయి" అని వేణుగోపాల దీక్షితులు అన్నారు.

# పక్కన ఖాళీ కుర్చీతో.. సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆతిశీ



దిల్లీ: సెప్టెంబర్ 23 (తరణం బ్యూరో)దిల్లీ నూతన సీఎంగా ఆతిశీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సమయంలో ఆమె ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు.ఆయన కోసం పక్కన కుర్చీని ఖాళీగా ఉంచి, తాను వేరే సీట్లో కూర్చొని బాధ్యతలు చేపట్టారు. దీనికి సంబంధించిన దృశ్యాలను ఆప్( ఎక్స్(ట్విటర్) ఖాతాలో షేర్ చేసింది.అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ రామాయణంలోని ఓ సందర్భాన్ని ప్రస్తావించారు. "నాకు ప్రస్తుతం భరతుడికి ఎదురైన పరిస్థితే ఉంది. రాముడు వనవాసానికి వెళ్లినప్పుడు.. భరతుడు పాలించాల్సి వచ్చింది. సింహాసనంపై రాముడి పాదుకలు ఉంచి రాజ్యాన్ని ఏలాడు. ఈ కుర్చీ అరవింద్ కేజ్రీవాల్‌ది. నాలుగు నెలల తర్వాత జరిగే ఎన్నికల్లో దిల్లీలో మళ్లీ ఆయన అధికారాన్ని చేపడతారని విశ్వసిస్తున్నాను. ఆయన తిరిగివచ్చేవరకు ఈ కుర్చీ ఇక్కడే ఉంటుంది" అని ఆతిశీ అన్నారు. మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ .. సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తదుపరి ముఖ్యమంత్రిగా ఆతిశీ పేరును ప్రతిపాదించగా.. ఆప్ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అంగీకరించడంతో..రెండు రోజుల క్రితం ప్రమాణస్వీకారం చేశారు. ఆమెతో పాటు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ముకేశ్ అహ్లావత్, గోపాల్‌రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, కైలాశ్ గహ్లోత్, సౌరభ్ భరద్వాజ్ కేబినెట్ మంత్రులు ప్రమాణం చేశారు. దీనికిముందు ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ మాట్లాడుతూ..''దిల్లీ ప్రజలు ఎన్నికల్లో తీర్పు ఇచ్చేవరకు తాను ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చోనని కేజ్రీవాల్ అన్నారు. అయితే గత ఎన్నిల్లో ప్రజల తీర్పు మేరకు ఈ ఐదు సంవత్సరాల పాటు ఆ కుర్చీ ఆయనకే చెందుతుంది. వచ్చే ఎన్నికలు జరిగేవరకు మాలో ఒకరు కుర్చీలో కూర్చుంటారు. రాముడు లేనప్పుడు(రామాయణంలో) భరతుడు అయోధ్యను ఎలా పాలించాడో, మాలో ఒకరు దిల్లీకి సీఎంగా ఉంటారు" అని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

# భారత క్రీడా రంగంలో 'బంగారు' అధ్యాయం

**ప్రధాని మోదీ**



ఇంటర్నెట్ డెస్క్: సెప్టెంబర్ 23. (తరణం బ్యూరో)చెస్ ఒలింపియాడ్‌లో బంగారు పతకాలు సాధించడంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని.. కంపెనీల సీఈవోలు, అగ్రనేతలతో వరుసగా భేటీ అవుతున్నారు.ఈ క్రమంలో చెస్ ఒలింపియాడ్‌లో భారత్ స్వర్ణాలు గెలవడంతో సంతోషం వ్యక్తంచేశారు. "భారత క్రీడా రంగంలో సరికొత్త అధ్యాయం లిఖించారు. భవిష్యత్తు తరాలకు ఎంతో స్ఫూర్తినిచ్చేలా ఉంది. చెస్‌ను మరింతమంది కెరీర్‌గా మలుచుకొనేందుకు మార్గం చూపించారు. విజేతగా నిలిచిన ప్రతీఒక్కరికీ శుభాకాంక్షలు" అని మోదీ వెల్లడించారు. భారత చెస్‌లో ఇదొక అద్భుతం: చంద్రబాబుచెస్ ఒలింపియాడ్‌లో స్వర్ణాలు గెలిచిన ప్లేయర్లకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. భారత చదరంగంలో చరిత్ర సృష్టించడం ప్రశంసనీయమని కొనియాడారు. "చెస్ ఒలింపియాడ్ 2024లో డబుల్ గోల్డ్ సాధించి దేశం గర్వపడేలా చేశారు. అందులో మన తెలుగు ఛాంపియన్లు ఉండటం మరింత గర్వకారణం. ద్రోణవల్లి హారిక, పెండ్యాల హరికృష్ణకు ప్రత్యేక అభినందనలు" అని చంద్రబాబు పోస్టు పెట్టారు.ఇలా సాధ్యమైంది.. 45వ చెస్ ఒలింపియాడ్‌లో దేశానికి రెండు స్వర్ణాలు దక్కాయి. ఉత్కంఠభరిత పోరులో విజయాలతో మన జట్లు చరిత్రను తిరగరాశాయి. ముందుగా ఓపెన్ విభాగంలో భారత పురుషుల జట్టు 21 పాయింట్లతో పసిడిని సొంతం చేసుకుంది. చివరిదైన 11వ రౌండ్లో భారత్ 3.5–0.5 తేడాతో స్లోవేనియాను చిత్తు చేసింది. అనంతరం అమ్మాయిలు కూడా 3.5–0.5 తేడాతోనే అజర్‌బైజాన్‌ను ఓడించారు. ఓపెన్‌లో 10 రౌండ్లు ముగిసేసరికి భారత్ 19, చైనా 17 పాయింట్లతో వరుసగా తొలి రెండు స్థానాల్లో నిలిచాయి. ఈనేపథ్యంలో ఆఖరి రౌండ్లో భారత్ టై చేసుకున్నా విజేతగా నిలిచేది. కానీ అద్భుత ప్రదర్శన కొనసాగిస్తూ మన కుర్రాళ్లు విజయ ఢంకా మోగించారు.

# కుల గణన' పేరు చెప్పడానికే ప్రధాని భయపడుతున్నారు

**రాహుల్**



దిల్లీ: సెప్టెంబర్ 23. (తరణం బ్యూరో)కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భాజపాపై మండిపడ్డారు. భాజపా బహుజన వ్యతిరేకి ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా..రిజర్వేషన్లను కాపాడుకుంటామన్నారు. 'కుల గణన' పేరు చెప్పడానికే ప్రధాని భయపడుతున్నారని, బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు.''బహుజన వ్యతిరేక భాజపా ఎన్ని అబద్ధాలు వ్యాప్తి చేసినా - రిజర్వేషన్లకు నష్టం జరగనివ్వం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతీ వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము" అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ ఇప్పటికే పలుమార్లు రిజర్వేషన్ల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా (%ఖూూ%) పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ గాంధీ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం అంతంతమాత్రంగానే ఉందన్నారు. దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రాహుల్‌పై విమర్శలు వచ్చాయి. దీంతో ఆయన తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది

# పని ఒత్తిడిపై నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలు

**కాంగ్రెస్, శివసేన ఫైర్**



ఇంటర్నెట్ డెస్క్: సెప్టెంబర్ 23 (తరణం బ్యూరో) ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివాదంలో చిక్కుకున్నారు. యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియా ఉద్యోగి మరణాన్ని ఉద్దేశిస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి.విద్యార్థులకు చదువుతో పాటు పని ఒత్తిడిని జయించడం గురించి కూడా విద్యా సంస్థలు బోధించాల్సిన అవసరం ఉందంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు విమర్శలకు తావిచ్చాయి. దీంతో కాంగ్రెస్ సహా విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.చెన్నైలోని ఓ కళాశాలలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. విద్యార్థులకు మంచి విద్య అందించడం, వారికి కొలువులు వచ్చేలా సన్నద్ధత చేయడంతోపాటు వారికి పని ఒత్తిడి నిర్వహణ మీదా బోధన జరగాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. సీఏ చదివిన ఓ యువతి పని ఒత్తిడి తాళలేక మరణించారన్న వార్త తనను కలచి వేసిందని పేర్కొన్నారు. అయితే, కంపెనీ పేరు గానీ, ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగి పేరు గురించి ప్రస్తావించకుండా ఆమె మాట్లాడారు. "దైవత్వాన్ని నమ్ముకుంటే పని ఒత్తిడిని జయించొచ్చు. దేవుడి మీద నమ్మకం ఉంచితే.. దేవుడి అనుగ్రహం ఉంటే.. సహజంగానే క్రమశిక్షణ అలవరుతుంది. అప్పుడే ఆత్మశక్తి పెరుగుతుంది. తద్వారా మనోబలం సమకూరుతుంది" అని నిర్మలా సీతారామన్ అన్నారు. విద్యా సంస్థలు దైవత్వాన్ని, ఆధ్యాత్మికతను బోధిస్తే పిల్లలు మనోబలంతో వృద్ధిలోకి రాగలరని తాను విశ్వసిస్తానని పేర్కొన్నారు.

# 'కాళేశ్వరం'పై మళ్లీ విచారణకు హాజరవ్వండి

**జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్**

హైదరాబాద్: సెప్టెంబర్ 23 (తరణం బ్యూరో)కాళేశ్వరం ఎత్తిపోతల్లోని బ్యారేజీలపై న్యాయ విచారణ నిర్వహిస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ మళ్లీ దర్యాప్తు కొనసాగించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల నిర్మాణంలో పనిచేసిన ఇంజనీర్లను రేపట్నుంచి శనివారం వరకు విచారించనుంది.అప్పటి ఈఎన్సీలను,

ఉన్నతాధికారులను ప్రశ్నించనుంది. ఈ నేపథ్యంలో అన్ని నివేదికలు ఇవ్వాలని నీటి పారుదల శాఖను కమిషన్ ఆదేశించింది.బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన ప్లేస్‌మెంట్ రిజిస్టర్, ఎంబుక్‌లను కూడా తీసుకురావాలని కమిషన్ ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ విచారణలో కమిషన్‌ను తప్పుదోవ పట్టించినా,



నేరపూరితంగా వ్యవహరించినా, వారిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయాలని, భవిష్యత్‌లో పదోన్నతులు ఇవ్వవద్దని ప్రభుత్వానికి సిఫారసు చేసే యోచనలో ఉన్నట్లు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వెల్లడించింది. తుది నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ విభాగానికి ఆదేశాలు జారీ అయ్యాయి. కాళేశ్వరం నివేదిక ఆధారంగా కాగ్ అధికారుల నుంచి కూడా వివరాలు తీసుకోనున్నట్లు కమిషన్ తెలిపింది.

# ఉచిత తిల తర్పణ కార్యక్రమం

## మహాలయ పక్ష అమావాస్య సందర్భంగా..

. కడప, కార్పొరేషన్ సెప్టెంబర్ 23 (తరణం విలేకరి) మహాలయ పక్షఅమావాస్య సందర్భంగా పెద్దలకు తిలాతర్పణం కార్యక్రమం చేసేదానికి బ్రాహ్మణల సౌకర్యార్థం చిన్న చౌక్ బైపాస్ రోడ్ లోని గాయత్రి సదనంలో సమైక్య బ్రాహ్మణ సమాఖ్య, అర్చక పురహిత సంఘం, జిల్లా బ్రాహ్మణ సంఘం , ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు బ్రాహ్మణ సంఘాల నాయకులు తెలియజేశారు 2వ తేదీ ఉదయం. 10 గంటలకు తిలా తర్పణ కార్యక్రమం ప్రారంభమవుతుంది. కార్యక్రమానికి వచ్చేటటువంటి బ్రాహ్మణులు పంచ, టవలు ,చెంబు,గ్లాసు, ఉద్ధరిని, అర్ఘ పాత్ర, తెచ్చుకోవాలని మిగతా సామాన్లు బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో గాయత్రి సదనం వాళ్ళు అందజేస్తారని తెలిశారు, కాబట్టి బ్రాహ్మణ సోదరులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోని పితృదేవతల పాత్రకు కృపలు కావాలని కోరుకుంటున్నామని బ్రాహ్మణ సంఘం నాయకులుతెలిపారు. పితృదేవతల ఆశీర్వాదం ఉంటే వంశ వృద్ధి, ఆర్థిక ఎదుగుదల, మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని, కుటుంబ చికాకులు తొలిగిపోతాయని, పిల్లలు మంచి బుద్ధులు సత్ప్రవర్తన, ఏర్పడేదానికి అవకాశం ఉ ఒటుందని ప్రముఖ పురహితులు, ఆధ్యాత్మికవేత్తలు తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సమైక బ్రాహ్మణ సంఘం నాయకులు డాక్టర్ గోపీనాథ్, శివరాం , బాలాజీ, ఉమామహేశ్వరరావు, అర్చక పు రోహిత సంఘ నాయకులు పిడతల



గోపాలకృష్ణ, శశి స్వామి,, కిషోర్. శేఖర్. గ ణ శ్, జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు, పి వి ఎస్ వి ప్రసాదరావు, పిఎస్ శ్రీనివాసరావు,ఐ. భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు

# గంగమ్మ తల్లికి గ్రామ బోనాలు సమర్పించిన భక్తులు

లక్కిరెడ్డిపల్లి,సెప్టెంబర్,23 తరణం విలేఖరిమండలంలో అనంతపురం గ్రామం వెలిసిన గంగమ్మ తల్లికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి గ్రామ బోనాలు సమర్పించారు భక్తులతో గంగమ్మ జాతర ఆవరణంలో కిక్కిరిసింది మాలాయపక్షాలలో చుట్టుపక్కల ఈడికిపల్లి , యనమల వాండ్లపల్లి, చౌటపల్లి గుడ్లవారిపల్లి, అర్జునవాడ చాలామంది గ్రామ బోనాలు మొక్కులు చెల్లిస్తారు వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు చెల్లు గంగరాజు యాదవ్ ఆదిమూల రామచంద్ర, రెడ్డి శేఖర్, యాదవ్ తెల్లవారి జామున అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు అలంకరించి పూజలు నిర్వహించారు ఆలయ నిర్వాహకులు మారుతీ ప్రసాద్ చైర్మన్ మురికినాటి రెడ్డయ్య భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు ఆలయ పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం

**- మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**



బ్రహ్మంగారి మఠం, సెప్టెంబరు 23(తరణం విలేఖరి) : ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. బ్రహ్మంగారి మఠం మండలంలోని రేకలకుంట గ్రామ పంచాయతీలో నిర్వహించిన మన మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మన ప్రభుత్వం వంద రోజుల్లోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. తర్వాత పంచాయతీలోని టీడీపీ నేతలు శాలువా పూలమాలలతో ఎమ్మెల్యే పుట్టాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, తహసీల్దారు దామోదర్ రెడ్డి, డీఈ మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ జ్యోత్స్న దేవి, మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ మాలేపాటి సుబ్బారావు, వెంకటేష్ నాయుడు, ఓబయ్య, ప్రతాప్, సుధాకర్, మల్లయ్య, పుల్లారెడ్డి, సుబ్బరాయుడు, కానాల మల్లికార్జునరెడ్డి, భూతప్ప నాయుడు, ముడుమాల పోలిరెడ్డి, యస్ఆర్ శ్రీనివాసులరెడ్డి, యల్లటూరు సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్, చిలమల నారాయణ, మేకల సుధాకర్, రామచంద్ర నాయుడు, నాగిపోగు గంగయ్య, బాలగాని నారాయణ యాదవ్, సెక్రటరీ సురేష్, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం

## హాజరైన మదనపల్లె కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్.

## పార్టీ కి పూర్వ వైభవం తేవ వడానికి అధ్యక్షుడి తో కలసి పనిచేస్తాం.

మదనపల్లె సెప్టెంబర్ 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా గాజుల భాస్కర్ ప్రమాణం చేశారు. ఆదివారం జిల్లా కేంద్రమైన రాయచోటి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి స్టేట్ మీడియా అధికార ప్రతినిధి ఎన్.తులసి రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు అల్లా బకాష్, మదనపల్లి నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ స్వాతంత్ర అనంతరం భారతదేశాన్ని సుదీర్ఘ కాలం పాలించి దేశ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి అమోఘ మన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉందని 2024 ఎన్నికల్లో త్రుటిలో అధికారం చేజారిపోవడం బాధాకరమన్నారు.దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ తల్లి లాంటిదని,రాహుల్ గాంధీ ఆణిముత్యం లాంటి వారని కొనియాడారు.2029లో అటు కేంద్రంలో,ఇటు ఏపీలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి గాజుల భాస్కర్ వన్నె తీసుకొస్తారని,పార్టీని ఆయన సమర్థవంతంగా ముందుకు నడిపిస్తాడని





ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామ సముద్రం మండల అధ్యక్షుడు ఖాదర్ బాషా,సీనియర్ నాయకురాలు మీనా కుమారి,మండల మహిళా ప్రెసిడెంట్ ఈశ్వరమ్మ, మదనపల్లి జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అలీ,నాగరాజ, సోమశేఖర్ శరత్ కుమార్ రెడ్డి, మహమ్మద్ రఫీ, మహబూబ్ ఫీర్, సమీర్, సయ్యద్,సోను పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చైతన్య సర్వీస్ సొసైటీ లో నిరాడంబరంగా అప్పిన పల్లి జన్మదిన వేడుకలు

## పిల్లలకు స్వీట్స్, స్నాక్స్ పంపిణి.

## భోజనాలు తీసుకెళ్లాడానికి పెద్ద పెద్ద క్యారియర్స్ వితరణ.

మదనపల్లి సెప్టెంబర్ 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :చైతన్య సర్వీస్ సొసైటీ లో అప్పిన పల్లి జన్మదిన వేడుకలు నిరాడంబరంగా కల్మషం ఎరుగని చిన్నారి బాలల నడుమ జరుపు కొన్నారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమం లో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనంద కృష్ణ చరణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్,ఏబిసి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి, మరసం ప్రధాన కార్యదర్శి యుగంధర్ ఆచారి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అప్పిన పల్లి భాస్కరాచారి, యుగంధర్ ఆచారి, సంస్థ వ్యవస్థాపకులు ఎంపి ఆనందన్, ప్రిన్సిపాల్ కవితా రాణి ల తో కలసి పిల్లలకు వృద్దులకు స్వీట్స్, స్నాక్స్ పంపిణి చేశారు. అదే విధంగా భోజనాలు ఆహార పదార్థాలను ప్రతి రోజు తీసుకెళ్లాడానికి అవసరమైన పెద్ద పెద్ద స్టీల్ క్యారియర్స్ సంస్థ కు అందజేశారు. ఈ సందర్భంగా అప్పిన పల్లి మాట్లాడుతూ తన పుట్టినరోజు ను పిల్లలతో కలసి చేసు కోవడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లోను తన సహాయ సహకారాలను అందిస్తానని స్పష్టం చేశారు. అలాగే సంస్థ అధ్యక్షులు ఆనందన్ మాట్లాడుతూ తమ సంస్థ అవసరాలు గుర్తించి చేయూత ను అందించిన భాస్కరాచారి సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ కవిత రాణి మాట్లాడుతూ సంస్థ కు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందిస్తు అండగా నిలిచిన భాస్కరాచారి సేవలకు




ధన్యవాదములు తెలిపారు. అనంతరం అప్పిన పల్లి భాస్కరాచారి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువ, జ్ఞాపిక తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో సంస్థ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# 2024 జాతీయ ఫార్మకో విజిలెన్స్ వారోత్సవాలు




రాజంపేట. సెప్టెంబర్.23 (తరణం ప్రతినిధి) రాజంపేట బోయినపల్లి లోని అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మకో విజిలెన్స్ ఉత్సవాలు నిర్వహించారని కళాశాల కార్యదర్శి డాక్టర్ సి. గంగిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలు ఔషధ దుష్ఫలితాలపై రోగికి అవగాహన కల్పించుట అను ఉద్దేశంతో గత వారం రోజులుగా కళాశాల ఫార్మసీలో ప్రాక్టీస్ చేయడం జరిగిందన్నారు. ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం అడ్వర్స్ డ్రగ్స్ రియాక్షన్ మానిటరింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. స్వర్ణలత గత వారం రోజులుగా ఔషధ దుష్ఫలితాలపై విద్యను అభ్యసించే విద్యార్థులకు జ్ఞానాన్ని పెంపొందించుటకై నిర్వహించిన క్విజ్ కార్యక్రమం మరియు పత్ర ప్రదర్శన కార్యక్రమం లో ఎంతో మంది విద్యార్థులు పాల్గొని కళాశాల అధ్యాపక బృందం వారిచే మంచి సలహాలను పొంది ఈ పోటీల్లో గెలుపొందడం జరిగిందన్నారు.గెలుపొందిన విద్యార్థులను బహుమతులతో సత్కరించారు.కార్యక్రమం నిర్వహణ అధికారి అయిన డాక్టర్ డి. గిరి రాజశేఖర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి విద్యార్థుల నుంచి వచ్చిన స్పందన ఉత్సాహం ఇతర అధ్యాపక బృందం వారి సహకారం వారికి ఎంతగానో తోడ్పడాలని విద్యార్థుల ఔషధాలు యొక్క దుష్ఫలితాలపై గొప్ప అవగాహన పెంచుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలోకళాశాల యాజమాన్యం కోశాధికారి సి. అభిషేక్ రెడ్డి, వైస్ చైర్మన్ సి. ఎల్లారెడ్డి, చైర్మన్ డాక్టర్ సి. రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 23(తరణం విలేఖరి) :మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీ తో గెలిచిన పుట్టా సుధాకర్ యాదవ్ 100 రోజులకే తను ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఘనత ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు దక్కుతుందని టీడీపీ మండలం అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రేకలకుంట పంచాయతీలోని బాగాదిపల్లె, చీకటివారి పల్లెకు వెళ్లేందుకు వీలుగా కోటి 20 లక్షల రూపాయలతో కొత్తగా మంజూరైన సిసి రోడ్డు నిర్మాణానికి శంకు స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సంతోషం కంటే వారికి కొత్తగా సిసి రోడ్ మంజూరు కావడం మరింత సంతోషకరమన్నారు. దశాబ్దాల తరబడి రోడ్డుకు నోచుకోక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ 2 గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



24.09_Thur-Tharanam 1-8.qxd 9/23/2024 6:25 PM Page 3



# పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లులు వెంటనే విడుదల

## -పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిపి నాగేంద్ర కుమార్.



కడప, చిన్న చౌక్, సెప్టెంబరు-23-(తరణం విలేఖరి)-రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు విడుదల చేయాలని, మెస్ బిల్లులు ఇవ్వకుండా సామాజిక, న్యాయ, పేద బస్సుయాత్ర చేయడం అన్యాయమని పిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిపి నాగేంద్ర అన్నారు. కడప నగరంలో బాలుర బాయ్స్ హాస్టల్లో నిరసన ఆయన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు గత ఎనిమిది నెలలుగా మెస్ ఛార్జీలు అందడంలేదన్నారు. నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరిగి పోతుండడంతో నిర్వహణ భారంగా ఉందని వార్డెన్లు తమ దృష్టికి తెచ్చారని అన్నారు. అలాగే హాస్టల్ విద్యార్థులకు గతంలో లాగా నోట్బుక్స్,పాఠశాల, మా బడిలాంటి స్టడీ మెటీరియల్స్, యూనిఫామ్, పెట్టెలు, గ్లాసులు, కాస్మెటిక్ చార్జెస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతినెల విద్యార్థులకు అందవలసిన మెస్ చార్జీలు అందకపోవడంతో వార్డెన్లు అప్పుచేసి మెను ప్రకారం భోజనం అందించలేకపోతున్నారన్నారు. దీంతో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని, ఇప్పటికి ప్రభుత్వం దీనిపై స్పందించి పెండింగ్లోఉన్న మెస్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేచేశారు. ఈ కార్యక్రమంలో వరుణ్, కృష్ణ, తేజ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు వస్తుసామగ్రి పంపిణి



కడప, చిన్న చౌక్, సెప్టెంబరు -23-(తరణం విలేఖరి)-విజయవాడ వరద బాధితులకు దుప్పట్లు, లుగీలు, టవల్స్, చీరలతో కూడిన వస్తుసామగ్రి పంపిణీ చేశామని దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఆయిలుమిల్లు ఓబులేసు, రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇదాఅందుల్లా పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలోని ముంపు ప్రాంతాలైన పాత రాజరాజేశ్వరిపేట, గొల్లపూడి, బొమ్మసాని సుబ్బారావు నగర్ ప్రాంతాల్లో వారు పర్యటించారు. అనంతరం బాధితుల ఇబ్బందులను గమనించి వస్తు సామగ్రిని పంపిణీ చేశామన్నారు. ఇటువంటి విపత్తుల సమయాల్లో దాతృత్వం అవసరమని తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్ఐ ఖాదరయ్య, టీచర్ అజ్మతుల్లా, మంటపంపల్లి బాషా, రాయలసీమ ఉపాధి హామీ మాజీ కమిషనర్ పోతుగంటి పేరయ్య, ఇతర సంఘ ప్రముఖులు పాల్గొన్నారు

# మందబైలు భూమిని ఆక్రమించారంటూ ఎమ్మార్వో కి వినతి పత్రం అందుచేతలి



అన్నమయ్య జిల్లా సుండుపల్లి సెప్టెంబర్23( తరుణం ప్రతినిధి)సుండుపల్లి మండలం బాగంపల్లి గ్రామపంచాయతీ గంగిరెడ్డి గారి పల్లి నందు 369 సర్వేనెంబర్ గల మంద బైలు భూమిని ఆక్రమించారని ఆ భూమి నందు పెద్ద పెద్ద చెట్లు వేసి కంచి వేసి అనుభవిస్తున్నారని, అలాగే ఆక్రమణదారుల పైన కఠిన చర్యలు తీసుకొని ఆ భూమిని ఎంపీపీ స్కూల్ కి ఆటస్థలం లేనందున ఆ మంద బైలు భూమిని రెవెన్యూ వారు స్వాధీన పరుచుకుని పిల్లలు ఆడుకునేందుకు ఆ స్థలాన్ని కేటాయించాలని గంగిరెడ్డి గారి పల్లి ఎంపీపీ స్కూల్ చైర్మన్ పి మల్లికార్జున, గంగిరెడ్డి గారి పల్లి గ్రామ ప్రజలు ఎమ్మార్వో దైవాధీనం కి వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే ఎమ్మార్వో దైవాధీనం స్పందిస్తూ ఆ మంద బైలు భూమి ఎంత ఉందో పరిశీలించాలని ఆర్ ఐ కి ఆదేశాలించారు.

# జిల్లాలోని ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి

## అన్నమయ్య, పించ ప్రాజెక్టులను పూర్తి చేసి, ప్రజాకాంక్షను నెరవేర్చాలని వినతి నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కలిసిన తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట. సెప్టెంబర్.23 (తరణం ప్రతినిధి) రాజంపేటతో పాటు అన్నమయ్య జిల్లాలో ప్రజల త్రాగు,మరియు సాగు అవసరాలు తీర్చే అన్నమయ్య ప్రాజెక్టు,పింఛ,గాలేరు నగరి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసి ఇక్కడి ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు కోరినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాజంపేట పార్లమెంట్ పరిధిలోని తంబళ్లపల్లె నియోజకవర్గానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు ని కలిసి అన్నమయ్య జిల్లాలో ఉన్న పలు ప్రాంతాల నీటి సమస్యలను ఆయన వారి దృష్టికి తీసుకెళ్లారు.ఈసందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యానికి రాజంపేట ప్రజల కల్పవృక్షంగా ఉన్న అన్నమయ్య ప్రాజెక్టు నీటిపాలైందని,అలాగే పింఛా ప్రాజెక్టును కూడా అత్యాశపరులు పొట్టన పెట్టుకున్నారని,ఆ దుర్ఘటనలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని,గత ఐదు సంవత్సరాల పరిపాలనలో అన్నమయ్య ప్రాజెక్టును కానీ, పింఛా ప్రాజెక్టును గాని వరద బాధితులను గాని తిరిగి పూర్వ వైభవానికి తెచ్చేందుకు ఆనాటి ప్రభుత్వం ఏమాత్రం ఆలోచించలేదన్నారు. అదేవిధంగా ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఉన్నందున అతి త్వరలో అన్నమయ్య, పింఛ ప్రాజెక్టుల పునర్నిర్మాణం పనులను ప్రారంభించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగు,సాగు మీరు అందించే బాధ్యతను తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.అన్నమయ్య జిల్లాలో అన్ని ప్రాంతాలకు వీలైనంత త్వరగా వివిధ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఆయన తెలియజేశారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాటల ప్రభుత్వం కాదు, ఇది మంచి ప్రభుత్వం

## టిడిపి రాష్ట్ర మహిళా ఉపా ధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి



రాజంపేట. సెప్టెంబర్.23 (తరణం ప్రతినిధి)ప్రజలలో సానుభూతి, ప్రచారాల కోసం నోటికి వచ్చిందల్ల హామిలు ఇచ్చే గత ప్రభుత్వంలా ఇది మాటల ప్రభుత్వం కాదని ఇది మంచి ప్రభుత్వం అని రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ,మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లెల శ్రీవాణి అన్నారు. సోమవారం రాజంపేట పట్టణంలో ఇంటి ఇంటికి వెళ్లి ఎన్డీఏ కూటమి వందరోజుల పాలనపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ లో కొత్త ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ పాలన, సంక్షేమ పథకాలు, ఇప్పటివరకు ప్రభుత్వం నెరవేర్చిన హామీలు,అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించేందుకు ఈనెల 20 నుండి 26 వరకు ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని మొదలుపెట్టింది అని అన్నారు. ఇందులో భాగంగా రాజంపేట పట్టణంలోని బోయపాలెం 1, బోయపాలెం 2, ఈడిగపాలెం వీధులలో ఇంటింటికి తిరిగి ఈ వంద రోజులలో రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చిన హామీలను అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ దానికి సంబంధించిన స్టిక్కర్లను,గోడ పత్రాలను ప్రతి ఇంటికి అంటించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మల్లెల సురేంద్ర, తుపాకుల గోపి, మేకల కృష్ణ, మల్లి ఆచారి, గంగయ్య, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# 100 రోజులలోనే ప్రజలకు ఏ ప్రభుత్వం చెయ్యని మేలు చేసారు



కమలాపురం, సెప్టెంబర్ 23(తరణం విలేకరి)కమలాపురం నియోజకవర్గంలోని కొప్పర్తి ఇండస్ట్రీ కారిడార్ అభివృద్ధికి కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, చంద్రబాబు నాయుడు సహకారముతో సెంట్రల్ గవర్నమెంట్ నుండి 2 వేల కోట్లు కేటాయించేలా చెయ్యడం జరిగింది అని,కానీ 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా రవీంద్రనాథ్ రెడ్డి ఒక్క అభివృద్ధి పని అయినా చేయకపోగా విమర్శలు చెయ్యడం సిగ్గు చేటుగా వుంది .కుల మతాలకు అతీతంగా భారతీయులందరికి ఏంతో పవిత్రమైన తిరుమల లడ్డు ప్రసాదంలో వాడే నెయ్యిని కూడా కల్తీ చేసి అపవిత్రం చేసి, భక్తుల మనోభావాలను దెబ్బ తీసిన దరిద్రమైన ఘనమైన చరిత్ర మీది. ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజుల్లోనే నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ తో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్, పింఛన్లు ఒకేసారి రూ. 1000 పెంచి రూ. 4000 ఇవ్వడం, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం, ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చెయ్యడం, ప్రతి నెల ఒక్కటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం, విజయవాడ నగరం వరదలలో విలవిలలాడుతున్నప్పుడు, 10 రోజుల పాటు బస్సులో వుండి, నిద్రాహారాలు మాని, ప్రజలను ఓ తండ్రి లాగా ప్రజలనుకాపాడుకున్నారు చంద్ర బాబు . వరదలు వచ్చినప్పుడు హెలికాప్టర్లో చక్కర్లు కొట్టడం, టెంట్ వేయించుకొని వెళ్లి అందులో నుండి పంటలను పరిశీలించిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. ఒక్క పక్క ప్రణాళిక ప్రకారం రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోయేదానికి ప్రభుత్వం చూస్తుంటే, సలహాలు సూచనలు ఇవ్వాల్సింది పోయి విమర్శలు చెయ్యడం సిగ్గు చేటుగా వుంది అని తెలియజేసారు.తెలుగుదేశం పార్టీ అంటేనే అభివృద్ధి మరియు సంక్షేమం అని, మీ లాగా దోచుకో దాచుకో అనే సిద్ధాంతం కాదు అని కడప జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా తెలియజేసారు. ఈ కార్యక్రమములో కమలాపురం మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి రాఘవరెడ్డి , కాపు నాయకులు దాది రామయ్య, యుపి జిల్లా బీసీ ఉపాధ్యక్షులు శంకర్ యాదవ్ , బొయిల్ల శంకర్ రెడ్డి , పాండు రంగారెడ్డి పాల్గొన్నారు.

# గుండ్లూరు శ్రీనివాసులును సన్మానించిన జిల్లా రజకసంఘం



కడప, చిన్న చౌక్, సెప్టెంబరు-23-(తరణం విలేఖరి)-సెప్టెంబరు 22వ తేదీ ఆదివారం ఉదయం 11గంటలకు స్థానిక కడప నగరములోని ఓల్డ్ రిమ్స్ నందుగల బి సి సంక్షేమ సంఘం కార్యాలయంలో రజకసంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకొనబడిన గుండ్లూరు శ్రీనివాసులును విశి ష్ట అతిథిగా ఆహ్వానించి రజకసంఘం ఆధ్వర్యములో చిరు సత్కారము చేయడమైనది. అభినందనీయులు గుండ్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ పేద ప్రజలు, బి సిలు,దళితుల సమస్యలు నాదృష్టికివస్తే మీడియా సహాయముతో పరిస్కారించడానికి ప్రయత్నము చేయగలనని తెలిపారు. ముఖ్య అతిథిగ పాల్గొన్న బత్తల లింగమూర్తి మాట్లాడుతూ జిల్లాలో బి సి ల ఐక్యమత్యముతో, రాజకీయాలకు అతీతముగా బి సి భవన్ సాధించగలిగామని అన్నారు. రజకసంఘం ఆహ్వానంమేరకు ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీనివాసులు, లింగమూర్తి,లాయర్ శ్రీనివాసులు, రాష్ట్రరజక సంఘం ఉపాధ్యక్షులు సి కృష్ణమూర్తి, రజకమహిళా నాయకులు లక్ష్మీదేవి, హేమలత, జిల్లా రజక నాయకులు కృష్ణయ్య, పిచ్చయ్య, ఎరికలయ్య, జయరాముడు, చిన్న గంగన్న, నాగేంద్ర, చెంద్రాయుడు, చంద్ర, రిమ్స్ శీను తదితర రజక నాయకులకు జిల్లా రజసంఘం అధ్యక్షులు చేలో రవికక్షతలు తెలియజేయడమైనది.

24.09_Thur-Tharanam 1-8.qxd 9/23/2024 6:25 PM Page 4



# యర్రపు రెడ్డి శరత్ గిరి రెడ్డి ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం ఏర్పాటు

అన్నమయ్య జిల్లా సుండుపల్లి సెప్టెంబర్ 23 ( తరుణం ప్రతినిధి ) సుండుపల్లి మండలం దిగువ గుల్లావాండ్లపల్లి ప్రాథమిక పాఠశాల నందు, గుల్లవాళ్ళపల్లి అంగన్వాడి కేంద్రం నందు, వెంగమా రాజు గారి పల్లి ఎంపీపీ పాఠశాల నందు శరత్ గిరి రెడ్డి ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యర్రపు రెడ్డి శరత్ గిరి రెడ్డి మాట్లాడుతూ నా తల్లి మాజీ సర్పంచ్యర్రపురెడ్డి నిర్మలమ్మ జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాలల నందు విద్యార్థులకు దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు దంత వైద్య శిబిరంలో పాల్గొని దంతాలకు సంబంధించిన సమస్యలు ఉన్న వారిని అక్కడే సమస్యకు తగ్గట్టుగా పరిష్కారంచేసి పిల్లలకు టూత్ బ్రష్ లు టూత్ పేస్ట్ లు అందజేస్తున్నట్టుగా యర్రపురెడ్డి శరత్ గిరి తెలిపారు. దంత వైద్య నిపుణులు జి మౌనిక గారు కూడా ఇలాంటి కార్యక్రమాలు పాల్గొనడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మున్ముందు నిర్వహిస్తామని అలాగే సుండుపల్లి మండలంలో ఎప్పుడు ప్రజల్లో ఉంటానని ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన ఆ సమస్యలు పరిష్కరించే విధంగా నేను అందుబాటులో ఉంటానని యర్రపు రెడ్డి శరత్ గిరి రెడ్డి తెలిపారు. ఈ వైద్య శిబిర కార్యక్రమంలో పాల్గొన్న మండల ఎంఈఓ రవి నాయక్ దిగువ గుల్లా వాండ్ల పల్లి ప్రాథమిక పాఠశాల చైర్మన్ రాసరాయుడు,మెడికల్ షాప్




రమేష్,దిగువ గుల్లా వాండ్ల పల్లి ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణవేణి ఉపాధ్యాయులు పార్వతమ్మ రేణుకా దేవిఅలాగె వెంగమారాజుగారిపల్లి ప్రాథనోపాధ్యాడు వై శ్రీధర్ రెడ్డి పి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటా మన ప్రభుత్వం మంచి ప్రభుత్వ కార్యక్రమం



అన్నమయ్య జిల్లా సుండుపల్లి సెప్టెంబర్ 23 ( తరుణం ప్రతినిధి) సుండుపల్లి మండలం ఎగువ ఈడిగి పల్లి నందు మన ప్రభుత్వం మంచి ప్రభుత్వ కార్యక్రమాన్ని యర్రపు రెడ్డి శరత్ గిరి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా రాష్ట్రంలో వంద రోజులు పరిపాలన పూర్తయిన సందర్భంగా ప్రతి ఇంటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వంద రోజులు లోనే ప్రజలకు ఎండిఏ కూటమి ప్రభుత్వం ద్వారా ఎంతో మేలు జరిగిందని ఇంక పైన కూడా ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని యర్రపు రెడ్డి శరత్ గిరి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలోటీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు,టిడిపి నాయకులు రెడ్డయ్య, సుబ్బరామయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- 164 సీట్లు సాధించిన ప్రజా ప్రభుత్వం
- లోకేష్ బాబుకు ముఖ్యమంత్రి పదవ అంటే కొత్తయేమి కాదు
- నాలో తప్పులు ఉన్న ఎత్తి చూపించండి
- కత్తెరలను కాజేసే వారు కూడా ఉంటారు
- తప్పులు చేసిన వారిని నిర్భయంగా నిలదీయండి
- అధికారులు గైరహాజరు కావడం బాధాకరం
- అధికారుల గైర్హాజన్ ను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తాం

.-రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం

ఒంటిమిట్ట సెప్టెంబరు 23 తరణం విలేఖరి రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఒంటిమిట్ట మండలం లో సోమవారం ప్రారంభించగా రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు మండల పరిధిలోని కార్యకర్తలు, అభిమానులు బాణాసంచా పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. వారు శాలువా కప్పి గజమాలవేసి ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత "ఇది మంచి ప్రభుత్వం" అని అనిపించుకుంటుందన్నారు. అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే "అన్న



క్యాంటీన్లు", యువత భవిష్యత్తుకు "మెగాడీఎస్సీ" ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ వద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు గైర్హాజరు కావడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. జేబులు కత్తిరించే వారే కత్తెరలు పెట్టుకుంటారని, మరికొంతమంది కత్తెరలను కాజేసే వారు కూడా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్, టిడిపి మండల ఇన్చార్జి సుగవాసి శ్రీనివాసులు, ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, క్లాస్ 1 కాంట్రాక్టర్ ఎస్వీ రమణ, గీతాంజలి విద్యాసంస్థల అధినేత గీతాంజలి రమణ, లీగల్ సెల్ అడ్వకేట్ లక్ష్మీనారాయణ, టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, పత్తి సుబ్బరాయుడు, అంగదాల వెంకటసుబ్బయ్య, వీరాంజనేయ రెడ్డి, నామాల వెంకటయ్య, చింతరాజుపల్లి బొడ్డే రమణ, చింతరాజుపల్లి పుల్లారెడ్డి, మండపం పల్లి ఎంపీటీసీ సుంకేసుల భాష, ముద్దు కృష్ణారెడ్డి, లక్ష్మీ రెడ్డి, మౌలాలి, డాక్టర్ జిలాని, పసుపులేటి భారతి, వినోద మండల పరిధిలోని కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల కూటమి పాలనకు ప్రజల్లో ఆనందం

### టిడిపి నాయకులు నాగూర్ వలి



మదనపల్లి సెప్టెంబర్ 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : ఏపీలో కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనకు ప్రజల్లో ఆనందం వ్యక్తం అవుతోందని టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు శాసనసభ్యులు షాజహాన్ బాషా సూచనతో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగా సోమవారం 14వ వార్డు పరిధిలో యన్.వి.ఆర్ వీధి,శేష్ మహల్ ఏరియాలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు కార్యక్రమాల గురించి వివరించి స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను పగడ్బందీగా అమలు చేస్తుందన్నారు. ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య,వికలాంగ పెన్షన్లను రూ.4000,6000 వేలు పెంచడం, అన్న క్యాంటీన్లు ప్రారంభించడం, మెగా డీఎస్సీ నోటిఫికేషన్లను విడుదల చేయడం జరిగిందన్నారు. త్వరలోనే మిగిలిన సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కు తుందని కొని యాడారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారంతో 14వ వార్డులో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు.అదేవిధంగా జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల నందు నిరుద్యోగుల కోసం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని తద్వారా నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు పొందడం సంతోషం గా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో చలపతి, ఖాదర్ బాషా,స్వామి, నారాయణ మరియు సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల పైన అవగాహన కలిగి ఉండాలి

### - స్వచ్ఛంద సేవా సంస్థలు

బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 23(తరణం విలేఖరి) : జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా 15 వ రోజు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్రహ్మంగారి మఠంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం నందు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రావడం జరిగింది. సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మత్తు మాదకద్రవ్యాలు వాడడం వలన యువత ఆరోగ్యం క్షీణించిపోయి మేధాశక్తి కోల్పోతున్నారని కావున యువత ఈ దేశానికి వెన్నుముక కాబట్టి వారికి మాదకద్రవ్యాల పైన మంచి అవగాహన కల్పించే విధంగా స్వచ్ఛంద సేవా సంస్థలు వెళుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని కొనియాడారు.కళాశాల ప్రిన్సిపాల్ మూర్తి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వాడుతున్న తల్లిదండ్రులు ఏవరైనా ఉంటే దాని వల్ల జరిగే అనర్థాలను తెలియజేయాలని భారత పౌరులుగా పుట్టినందుకు ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల నిర్మూలనకై నడుబిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



స్వచ్ఛంద సేవా సంస్థప్రతినిధులు మాలకొండయ్య, పుల్లగూర నారాయణ స్వామి, ఫౌండేషన్ అధ్యక్షులు ఉపేంద్ర, బసిరెడ్డి, శ్రీనివాసులు, హిదాయతుల్లా, ఉపాధ్యాయులు మొదలైన వారు పాల్గొన్నారు.

# కూటమి వందరోజుల పాలనపై ఇంటింటికి కరపత్రాలు

రాజంపేట/ నందలూరు. సెప్టెంబర్. 23 తరణం ప్రతినిధి) ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజవర్గం నందలూరు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా సోమవారం నందలూరు బస్టాండ్ కూడల నుండి జనసేన పార్టీ, తెగుదేశం పార్టీ, బిజెపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి వందరోజుల మంచి ప్రభుత్వం గురించి తెలియజేస్తూ ఇంటింటికి కరపత్రాలు పంచారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇన్చార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు తమ్ముడు మాజీ జెడ్పిటిసి, జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు పాల్గొని మాట్లాడుతూప్రజల విశ్వసనీయత పొందడంలో కూటమి ప్రభుత్వం తొలి అడుగు వేసిందన్నారు.మూడు పార్టీల సఖ్యత, సమన్వయంతోముందుకు సాగడంతో ఆంధ్రప్రదేశ్ కు కేంద్రంలోనూ ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.వికసిత ఆంధ్ర ప్రదేశ్ కోసం ప్రణాళిక,విధాన పరమైన నిర్ణయాల్లో మార్పులతో పాలనలో నూతనోత్తేజం వచ్చిందన్నారు.విపత్తులని ధృడంగా ఎదుర్కుంటూ ప్రజలకి భరోసాకల్పిస్తూ,విద్వేష రాజకీయాల్ని జయిస్తూ ప్రజలకి చేరువైన ప్రజా ప్రభుత్వంఅని తెలిపారు.ఈ కార్యక్రమంలోటిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనారాయణ,



యెద్దల సుబ్బరాయుడు, మస్తానయ్య, జంగంశెట్టి సుబ్బయ్య, మున్వర్, పెంచలయ్య, హిమగిరి, అమీర్, వసుంధర, గురువి గారి వాసు, మోడపోతుల రాము, పాండే, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సుగవాసి కి ఘన సన్మానం




ఒంటిమిట్ట సెప్టెంబర్ 23 తరణం విలేఖరి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం సోమవారం ఒంటిమిట్ట లో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆయనను ఒంటిమిట్ట మండలం టిడిపి అధ్యక్షులు గజ్జల నరసింహ రెడ్డి, క్లాస్ 1 కాంట్రాక్టర్ ఎస్ వి రమణ గజమాల వేసి ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి పుష్ప మాల వేసి సత్కరించారు. ఆయనకు ముందుగా భాణాసంచా పేల్చి పుస్పాలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు.

# పారి పోయిన విద్యార్థిని తిరిగి అప్పగించిన ఖానాపూర్ పోలీస్



ఖానాపూర్ సెప్టెంబర్ 23(తరణం బ్యూరో ) ఖానాపూర్ పట్టణం లోని జ్యోతి బాపులే హాస్టల్ లోఉన్న విద్యార్థి. చదువుకోవడం ఇష్టం లేక ఓ విద్యార్థి ఇంటిమీద బెంగతో ఆదివారం రాత్రి హాస్టల్ నుండి ఎవ్వరికి తెలియకుండా తప్పించుకొని వెళ్లారు తర్వాత ఎటు వెల్లాలో తెలియక ఏడుస్తున్న ఆ బాలుడిని అక్కడే ఉన్న ఒక వ్యక్తి చూసి డయల్ 100 కి కాల్ చేయగా, కాల్ అందుకున్న బ్లూ కోల్ట్ సిబ్బంది అయిన సుధీర్ కుమార్, సంతోష్ లు వెంటనే స్పందించి అక్కడికి వెళ్లి వివరాలు తెలుసుకొనగా ఆ బాలుడి పేరు నిక్షిత్, 5వ తరగతి , ఖానాపూర్ లో గల మహాత్మ జ్యోతిబాపులే హాస్టల్ లో చదువుకుంటున్నాడని హాస్టల్ లో ఉండి చదువుకోవడం ఇష్టం లేక, ఇంటిమీద బెంగతో రాత్రి సమయంలో హాస్టల్ నుండి తప్పించుకున్నాడని తెలిసింది. అయితే ఆ బాలుడికి ధైర్యం చెప్పి మళ్ళీ హాస్టల్ కి తీసుకు వెళ్లి హాస్టల్ సిబ్బందికి అప్పగించారు విషయం తెల్సుకొన్న బ్లూ కోల్ట్ సిబ్బంది సుధీర్ కుమార్ సంతోష్ లను జిల్లా ఎస్ పి జానకి షర్మిల ఖానాపూర్ సీఐ సైదా రావులు అభినందించనారు.

# గురజాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానవతా దినోత్సవం

## ..గురజాడ జయంతి




శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 23 (తరణం ప్రతినిధి): కేంద్రీయ విశ్వవిద్యాలయంలో మహాకవి గురజాడ అప్పారావు జయంతిని జాతీయ "మానవతా దినోత్సవం"గా జరుపుకోవాలని గురజాడ ఫౌండేషన్ (అమెరికా, భారత్ ) పిలుపునిచ్చింది. మానవత్వమే ప్రధాన ఆశయంగా తన రచనలను కొనసాగించిన గురజాడ అప్పారావు 163 వ జయంతిని పురస్కరించుకొని "మానవతా దినోత్సవం" గా ప్రకటిస్తుందని ప్రకాశిక త్రైమాస పత్రిక ప్రధాన సంపాదకులు, గురజాడ అంతర్జాతీయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య కొవ్వలి గోపాలకృష్ణ ప్రకటించారు. ఆయనఅధ్యక్షతన (అమెరికా కాలమానం ఆదివారం, భారత కాలమానం శనివారం రాత్రి 21.9.2024)అంతర్జాల సమావేశాన్ని నిర్వహించారు. హెచ్ సి యు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు, ప్రకాశిక త్రైమాస పత్రిక సీనియర్ ఎడిటర్ ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు తన కీలకోపన్యాసంలో దేవుడు, మానవాతీత శక్తులకంటే తమ చుట్టూ మసిలే మనుష్యుల్లోనే దైవాన్ని చూడాలని, దేశ సరిహద్దులను మాత్రమే కాకుండా, దేశంలోని ప్రజలను ప్రేమించాలని గురజాడ దేశభక్తికి నూతన నిర్వచనమిచ్చారన్నారు. తనకాలంలో ఉన్న కన్యాశుల్కం, అస్పృశ్యత, వేశ్యా సమస్య, స్త్రీ విద్య వంటి సమస్యలతో పాటు, ప్రజలందరికీ సులభంగా జ్ఞానాన్ని అందించే వ్యావహారిక భాష కోసం విశేషంగా కృషిచేసిన గురజాడ ను భాషావేత్తలు గిడుగు రామమూర్తి పంతులుతో సమానంగా గుర్తించకపోవడం విచారకరమన్నారు. గురజాడ వారు సృష్టించిన పాత్రలు అపూర్వమైనవనీ, గిరీశం, మధురవాణి పాత్రలు దీనికి సజీవ సాక్ష్యంగా నిలుస్తాయ న్నారు. గురజాడ సాహిత్య మంతా మూఢ విశ్వాసాల ఖండన, అభ్యుదయ దృష్టి, సామాజిక అసమానతల నిరసన, సమాజ సంస్కరణ దృక్పథం, భాషా సంస్కరణ దృష్టి తో కూడి నేటికీ ప్రాసంగికతను కోల్పోకుండా ఉ ందని వ్యాఖ్యానించారు.ఆచార్య కొవ్వలి గోపాల కృష్ణ తన అధ్యక్ష ఉపన్యాసంలో గురజాడ కమ్యూనిష్టులకి కార్ల్ మార్క్స్ గానూ, అభ్యుదయ వాదులకి, ఆదర్శ వాదులకి అగ్రజుడు గానూ, చాందసులకి సత్యవాదిగాను కనిపిస్తాడు. అంగబలం, అర్థ బలం లేని అర్భక సామాజిక చైతన్య మూర్తి మరణానంతరం శతాబ్దికి పైగా తెలుగువారి గుండెల్లో అభ్యుదయ ఆలోచనలు గుబాళిస్తున్నాడని గోపాల కృష్ణ వ్యాఖ్యానించా రు. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాల కులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ విశిష్ట అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..గురజాడ సాహిత్యమంతా మానవీయ దృక్పథం, దేశభక్తి, స్త్రీ సముద్ధరణ, ప్రజాస్వామిక భావజాలంతో విరాజిల్లు తుందన్నారు. భారత ప్రభుత్వం, రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రతి ఏటా గురజాడ జయంతిని "మానవతా దినోత్సవం" గా అధికారికంగా నిర్వహించాలని గురజాడ ఫౌండేషన్ కోరుతున్నట్లు గురజాడ అరుణ, గురజాడ రవీంద్రుడు తెలియజేశారు. మానవతా దినోత్సవం" సందర్భంగా ప్రత్యేకంగా రాసిన శివాజీ తుంబలి గీతాన్ని సభలో ఆవిష్కరించారు. ప్రముఖ చిత్రకారుడు, "మహాకవి గురజాడ" సినిమా దర్శకుడు శ్రీ చొక్కా తుషార్ దర్శకత్వం లో రూపొందుతున్న "మహాకవి గురజాడ" సినిమా ట్రైలర్ ని ప్రదర్శించి, వందన సమర్పణ చేశారు.

# హైడ్రా దెబ్బకు అమీన్ పూర్, కుకట్ పల్లి వాసులు..విలవిల



పఠాన్ చేరు, సెప్టెంబర్ 23 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలో స్థలాలను ఆక్రమించి నిర్మించిన నివాసాలను, బిల్డింగ్ లను నేలమట్టం చేసింది. ఈమేరకు ఆదివారం జరిగిన కూల్చివేతలకు సంబంధించిన వివరాలను హైడ్రా మీడియాకు వెల్లడించింది. ప్రభుత్వ 12 స్థలాలు, చెరువులు, ఎఫ్ఎల్, బఫర్ జోన్ లలో నివాసం కోసం కాకుండా వ్యాపారం కోసం ఏర్పాటు చేసిన నిర్మాణాలను మాత్రమే నేడు కూల్చివేసినట్లు స్పష్టం చేసింది. కూకట్ పల్లి నల్లచెర్వు 27 ఎకరాల 11 విస్తీర్ణంలో ఉండగా సర్వే నెంబర్ 66,67,68,69లో 16 కమర్షియల్ షెడ్లు. ప్రహరీ గోడలను 31 ఆక్రమంగా నిర్మించినట్లు గుర్తించామని వాటిని కూల్చివేసి నాలుగు ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. అలాగే సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండలం కిష్టారెడ్డి పేట, పటేల్ గుడలో ఉన్న ప్రభుత్వం భూములను ఆక్రమించి వాణిజ్య కార్యకలాపాల కోసం భవణాలు నిర్మించారని పేర్కొంది. కిష్టారెడ్డి పేటలో సర్వేనెంబర్ 164లో వాణిజ్యపరంగా నిర్వహిస్తున్న మూడు, ఐదంతస్తుల భవనాలను కూల్చివేశామ 29 ని, అక్కడ ఎకరం ప్రభుత్వ స్థలం స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. అలాగే పటేల్ గుడలోని సర్వే నెంబర్ 12/2, 12/3లోని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి 25 నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని, వాటిని తొలగించి మూడుఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. ఈ మూడు ప్రాంతాలలో కలిపి మొత్తం 8 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించినట్లు హైడ్రా వివరించింది. ఇందుకు రెవెన్యూ, నీటిపారుదల, టౌన్ప్లానింగ్ అధికారులతో కలిసి సంయుక్తంగా మూడుచోట్ల ఆపరేషన్ చేపట్టామని వెల్లడించింది. కాగా హైడ్రా ఏర్పడి రెండు నెలలుపూర్తిగా ఇప్పటివరకు 26చోట్ల 306 అనధికారిక -11 నిర్మాణాలను కూల్చివేసి 119 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణ దారుల నుంచి విడిపించింది. 82 బాధితుల కన్నీళ్లు..అమీన్ పూర్ లో ఆక్రమణల తొలగింపు సందర్భంగా బాధితులు కంటతడి పెట్టారు. తెల్లవారు జామునే వచ్చి పోలీసులు బందోబస్తుతో కూల్చివేతలు చేపట్టారని అమీన్ పూర్ మాజీ సర్పంచ, బిల్డర్ చంద్రశేఖర్, బాధితులు హైడ్రా అధికారులపై మండిపడ్డారు. కోర్టులో స్టేటస్ కో ఉన్నా కూడా కూల్చివేతలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పాటి శాపంగా మారిందని. ఇంట్లో కిరాయికి నివాసం ఉంటున్న వారి ఇండ్లను కూడా వదలకుండా ఇంట్లోని విలువైన సామాన్లు కూడా తీసుకోనివ్వలేదని, పోలీసులతో తమను అడ్డుకున్నారని బాధితులు వాపోయారు. గతంలో అధికారులు అట్టి భవన నిర్మాణాలకు పర్మిషన్ ఇచ్చి ఇప్పుడు మాకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని బాధితులు, ప్రజా సంఘాలు మండిపడుతున్నారు. ఇకనైనా అధికారులు అమీన్ పూర్ ప్రభుత్వ 78 స్థలాల్లో పర్మిషన్ జారీ చేసిన అధికారుల జాబితాను బయటకి తీసి వెంటనే వారిని ఉద్యోగం నుంచి తొలగించాలని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మహాత్మ జ్యోతిబాపూలే కళాశాలలలో స్వచ్ఛ ప్రతిజ్ఞ




ఖానాపూర్ సెప్టెంబర్ 23(తరణం బ్యూరో )ఖానాపూర్ పట్టణంలోని జెకే నగర్ లో గల మహాత్మ జ్యోతి బాపులే బాలిక ల పాఠశాల,కళాశాలలో సోమవారం మున్సిపల్ శాఖ తరఫు స్వచ్ఛ ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం పాల్గొని విద్యార్థులు సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు ప్రజలు ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్క ఇంటి వద్ద మరుగుదొడ్లను నిర్మించుకోవాలని బహిరంగ ప్రదేశాలలో మూత్ర, మల విసర్జన చేయకూడదని, చైర్మన్ సత్యం అన్నారు మరుగుదొడ్ల పైన విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్ కౌన్సిలర్స్ నాయకులు జన్నారపు శంకర్ షబ్బీర్ పాషా మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది మెప్మా సిబ్బంది టీచర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం సహాయ నిధికి కోటి విరాళం అందజేసిన..గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్

పఠాన్ చేరు, సెప్టెంబర్ 23 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని రుద్రాంలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అధ్యక్షుడు, విశాఖపట్నం పార్లమెంటు (లోక్ సభ) సభ్యుడు శ్రీభరత్ మతుకుమిల్లి తెలంగాణ వరద సహాయక చర్యలకు మద్దతుగా సీఎం సహాయ నిధికి (సీఎంఆర్ఎఫ్)కి ఆదివారం కోటి రూపాయల చెక్కును అందజేశారు. గీతం ఉద్యోగుల ఒకరోజు వేతనాన్ని, తెలంగాణ సీఎం అనుముల రేవంత్ రెడ్డిని ఆయన జుబ్లీహిల్స్ నివాసంలో కలిసి ఈ చెక్కును స్వయంగా అందజేశారు. కొద్దిరోజుల క్రితమే ఆంధ్ర ప్రదేశ్ వరద బాధితుల సహాయక చర్యలకు మద్దతుగా సీఎం నారా చంద్రబాబు నాయుడుకు స్వయంగా కలిసి కోటి రూపాయల చెక్కును విరాళంగా అందజేసిన విషయం విదితమే, సామాజిక బాధ్యత, మానవతా సహాయం పట్ల తమ అంకిత భావాన్ని ప్రతిబింబిస్తూ, క్లిష్టమైన సమయంలో సహాయ చర్యలకు మద్దతు ఇవ్వడానికి గితం యొక్క నిబద్ధతను ఈ ఉదాహర విరాళాలు చాటి చెప్తున్నాయని అనడంలో అతిశక్తి లేదు. ఈ కార్యక్రమంలో శ్రీభరత్ తో పాటు పూర్వ ఐఏఎస్ అధికారి, గీతం ముఖ్య పరిపాలనాధికారి (సీఏవో) బీ.ఆర్,మీనా, గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు,



కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ డీన్ సయ్యద్ అక్బరుద్దీన్, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణ

## .ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, సెప్టెంబర్ 23 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని ప్రజలకు ఆపద కాలంలో సీఎం సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పఠాన్ చేరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్ లు, మున్సిపాలిటీలకు చెందిన 118 మంది లబ్దిదారులకు మంజూరైన 43 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా సీఏం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. వచ్చే నెలలో అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు అందించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, విజయ్ కుమార్, నరసింహారెడ్డి, వెంకటేష్, రాము, రాజు, సంజీవరెడ్డి, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు త్రుతగతిన పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

## ప్రజా ఫిర్యాదుల స్వీకారం

నిర్మల్ సెప్టెంబర్ 23(తరణం బ్యూరో )ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆమె అర్జీలను స్వీకరించారు. విద్య, వైద్య, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, అలాగే సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదల



కోసం ప్రారంభించిన బాలశక్తి కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు పాల్గొని పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఆర్వో భుజంగ్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

24.09_Thur-Tharanam 1-8.qxd 9/23/2024 6:25 PM Page 6



# మానవతాదివస్ గా గురజాడ జయంతి

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 23 (తరణం ప్రతినిధి):కేంద్రీయ విద్యాలయంలో నవయుగ వైతాళికులు, ఆధునిక సాహిత్యానికి వెలుగుబాట గురజాడ వేంకట అప్పారావు 163 వ జన్మదినం సెప్టెంబర్ 21 తేదీని పురస్కరించుకొని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని తెలుగుశాఖ ఆధ్వర్యంలో "గురజాడ అప్పారావు జయంత్యోత్సవం" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు సభాధ్యక్షత వహించారు. ప్రధాన వక్తలుగా తెలుగుశాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు, ఆచార్య పమ్మి పవన్ కుమార్ ప్రసంగించారు. మొదట సభలోని వారందరు గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల అర్పించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ..తెలుగు సాహిత్యానికి గురజాడ చేసిన యోగదానం (కంట్రిబ్యూషన్) ఎంతో గొప్పదని, గురజాడ పుట్టిపెరిగిన ప్రదేశాలు, విద్యాభ్యాసం వంటి వివరాలు తెలిపారు. ప్రత్యేకంగా "కన్యాశుల్కం" నాటకంలోని ప్రధానమైన సామాజిక దృక్పథం, తాను దర్శించిన సామాజిక సమస్యలను నాటకంగా రచించారని అన్నారు. కళింగాంధ్ర భాషలో నాటకాన్ని రచించి సాహిత్యంలో అగ్రగామిగా నిలబెట్టారని, సమాజంలో నిలిచిపోయే పాత్రలను సృష్టించారని అన్నారు. తెలుగుశాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. అంతర్జాతీయ గురజాడ ఫౌండేషన్ వారు గురజాడ జన్మదినోత్సవాన్ని "మానవతా దినోత్సవంగా" ప్రకటించారని తెలిపారు. గురజాడ రచించిన కథా సాహిత్యం, కవిత్వం గురించి విశ్లేషిస్తూ,దిద్దుబాటు, సంస్కర్త హృదయం, మీ పేరేమిటి, మెటిల్డా, పెద్ద మసీదు, సౌదామిని వంటి కథలనుబీ ముత్యాలసరాలులో గల వివిధ కవితా ఖండికలను వివరించారు. ఆచార్య పమ్మి పవన్ కుమార్ గురజాడ భాషా దృక్పథాన్ని అసమ్మతి పత్రం, కన్యాశుల్కనాటకం, ఇతర రచనల ద్వారా ఆధునిక సమాజానికి అవసరమైన భాషను అందించడంలో విశేష ప్రజ్ఞను ప్రదర్శించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎం.గోనానాయక్, ఆచార్య డి.విజయలక్ష్మి, ఆచార్య పి. వారిజా రాణి, ఆచార్య వి. త్రివేణి, డాక్టర్ భూక్యా తిరుపతి, డాక్టర్ భుజంగరెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ బాశెట్టి లత, డాక్టర్ డి.విజయ కుమారి, పరిశోధక విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 23 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ చందానగర్ డివిజన్ పరిధిలోనీ దీప్తిశ్రీ నగర్ పార్కులో గల హెల్త్ కేర్ సెంటర్ నందు ఒమేగా హాస్పిటల్, గచ్చిబౌలి వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, కంటి, దంత, రక్తపోటు, షుగర్, పల్స్, ఈసీజీ, 2%ణ% ఎకోతో పాటు మహిళలకు ప్యాప్సిమియర్, మోమోగ్రఫి మొదలగు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ నిహాలా షరీన్ (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ సాయితేజ ( ఆంకాలజిస్ట్ ), డాక్టర్ అనుష (డెంటల్) డాక్టర్ ప్రసాదరెడ్డి స్మార్ట్ విజన్ వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ..మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పుల వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు" అని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం" కావున,కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం, యోగ, ధ్యానము, నడక, కనీసం 40 నిమిషాలు చేయాలి, సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, గ్రుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటిపౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాలలి ని తెలిపారు. సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. అనారోగ్యంగా ఉంటే, అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదిం చి, వారి సూచనలు, సలహాలు పాటించి, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. మనం తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాలని తెలిపారు. 35 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ కూడా కనీసం రెండు సంవత్సరములకు ఒకసారి ప్యాప్సిమియర్, మోమోగ్రఫి వంటి క్యాన్సర్ సంబంధిత పరీక్షలు చేయించుకున్న యెడల వ్యాధి లక్షణాలు గర్తింపబడినట్లాతే, వెంటనే చికిత్స ప్రారంభించినట్లతే, ప్రస్తుతం వైద్యరంగంలో వచ్చిన అనేక పరిశోధనల వలన నూటికి నూరుశాతం వ్యాధి నయం కావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని తెలిపారు. కావున ప్రతి ఒక్క మహిళ ఈ వ్యాధికి సంబంధించిన పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి" అని అన్నారు. ఈ వైద్య శిబిరంలో 175 మందికి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సీతారామయ్య, సుమన్ రెడ్డి, మంగపతి, సురేష్, శేఖర్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్దన్, వాణి సాంబశివరావు, అమ్మయ్య చౌదరి, మల్లేస్వరి, నూతక్కి పూర్ణచంద్రావు, హాస్పిటల్ ప్రతినిధులు అనురాగ్, వెంకటేష్, కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు, తదితరులు పాల్గొన్నారు.



# అత్యుత్తమ ప్రపంచ పరిశోధకుడిగా గీతం ఫార్మసీ అధ్యాపకుడికి గుర్తింపు

### .బప్పాదిత్య చటర్జీ

పఠాన్ చేరు, సెప్టెంబర్ 23 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని రుద్రంలొ గల గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీని ప్రపంచంలోని అత్యుత్తమ పత్రాలను ప్రచురించిన రెండు శాతం పరిశోధకులలో ఒకరిగా స్టాన్ఫోర్డ్-ఎల్సేవియర్ (2024) గుర్తించి, దాని రికార్డులలో స్థానం కల్పించింది. ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు ఫార్మసీ, ఆరోగ్య పరిరక్షణ రంగంలో డాక్టర్ బప్పాదిత్య చూపిన గణనీయమైన ప్రభావాన్ని ప్రతిబింబిస్తోందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.శివకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉపకులపతి (ఇన్చార్జి వీసీ) ప్రొఫెసర్ వై.గౌతమరావు, గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరన్ దాస్, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ తదితరులు డాక్టర్ బప్పాదిత్యను అభినందించి నట్టు తెలియజేశారు. తమ తోటి అధ్యాపకులకు స్ఫూర్తినిచ్చేలా సాగిన ఆయన ప్రస్తానం, అంకితభావం, అద్భుత పనితీరును వారు బహుదా ప్రశంసించారన్నారు.ఈ విజయం డాక్టర్ బప్పాదిత్య కెరీర్ లో ఒక మెల్లురాయిగా మాత్రమే కాకుండా ఆరోగ్య సంరక్షణను అభివృద్ధి చేయడంలో ఆయన పరిశోధన ప్రపంచ ప్రభావాన్ని ప్రతిబింబిస్తోందని డాక్టర్ శివకుమార్ అభిప్రాయపడ్డారు.



# మెగా జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువత ఉద్యోగాలు

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా.

మదనపల్లి సెప్టెంబర్ 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల నందు సోమవారం మెగా జాబ్ మేళా జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా నియోజక వర్గం శాసన సభ్యులు షాజహాన్ బాషా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి జాబ్ మేళా ను ప్రారంభించారు. ఈ జాబ్ మేళా లో సుమారు 30 వరకు నాన్ ఐటి కంపెనీలు పాల్గొన్నాయి. డిగ్రీ అర్హత తో వివద కంపెనీలు ప్రతిభ వున్న వారిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా మాట్లాడుతూ రాష్ట్రం లో నిరుద్యోగ యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే మదనపల్లెలో జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మేళా ద్వారా ప్రతిభ కలిగిన యువతకు పలు కంపెనీలు గుర్తించి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం ఏంతో సంతోషంగా ఉందన్నారు. ముమ్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించి మరిన్ని ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పించడానికి గట్టి ప్రయత్నం చేస్తామన్నారు.జ్ఞానాంబిక కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురు ప్రసాద్ మాట్లాడుతూ నేడు డిగ్రీలు పూర్తి చేసిన యువత ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక పక్కదారి పడుతున్న సమయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని జాబ్ మేళా ను ఏర్పాటు చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం గర్వంగా ఉందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి తమ కళాశాల వేదిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల ప్రతినిధులు, కళాశాల సిబ్బంది, పార్టీ నాయకులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.




# తెల్లవారుజాము నుంచే కూల్చివేతలు ప్రారంభం

### .హైడ్రా



పఠాన్ చేరు, సెప్టెంబర్ 23 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలో పఠాన్ చేరు లోని పటేల్ గూడ లో గల అక్రమ నిర్మాణాలను తెల్లవారు జామునుంచే హైడ్రా కూల్చివేతలు ప్రారంభంచిందిహైదరాబాద్ లో ఆక్రమణల కూల్చివేతలను హైడ్రా తెల్లవారుజాము నుంచే ప్రారంభించింది. కూకట్ పల్లి నల్లచెరువులో, అమీన్ పూర్, మాదాపూర్ లో అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తున్నారు. నల్లచెరువు మొత్తం విస్తీర్ణం 27 ఎకరాలు ఉంది. ఇందులో ఎఫ్టీఎల్, బఫర్జోన్లో 7 ఎకరాలు ఆక్రమణకు గురైంది. బఫర్జోన్లోని 4 ఎకరాల్లో 50కిపైగా పక్కా భవనాలు, అపార్టుమెంట్లు నిర్మించారు. ఎఫ్టీఎల్లోని 3 ఎకరాల్లో 25 భవనాలు, 16 షెడ్లు ఉన్నాయి. నివాసం ఉన్న భవనాలను మినహాయించి 16 షెడ్లను హైడ్రా కూల్చివేస్తోంది. పఠాన్ చేరు లోని పటేల్ గుడలోని 30 అక్రమ నిర్మాణాలను హైడ్రా ఆధ్వర్యంలో కూలిచి వేత్తలు జరుగుచున్నవి.

# ప్రజా పిర్యాదుల వీడియో కాన్ఫరెన్సలో లో ఖానాపూర్ అధికారులు




ఖానాపూర్ సెప్టెంబర్ 23(తరణం బ్యూరో )ప్రతి సోమవారం జరిగే ప్రజా పిర్యాదులో బాగంగా ఖానాపూర్ తహసీల్దార్ కార్యాలయం లో వివిధ శాఖలా అధికారులు కలెక్టర్ ఆదేశాల ప్రకారం వీడియో కాన్ఫరెన్స్ లొ ఎం ఆర్ వో మామిడి శివరాజ్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ సునీత ఎంపీవో రత్నాకర్ రావు సీడీపీఓ సిబంది వివిధ అధికారులు పాల్గొన్నారు ఖానాపూర్ ప్రాంతానికి సంబంధించిన ఫిర్యాదులు వస్తే వెంటనే కలెక్టర్ కు వివరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు

# బిఆర్ఎస్ భవన్ లో ముఖ్య నాయకుల సమావేశంలో అందరు పాల్గొనాలని కోరిన..మిద్దెల మల్లారెడ్డి



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 23 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు నమస్కారం మంగళవారం సెప్టెంబర్ 24, 2024 న ఉదయం 10:30 గంటలకు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆధ్వర్యంలోబిఆర్ఎస్ భవన్ లో శేరిలింగంపల్లి ముఖ్య నాయకులతో విస్తృతస్థాయి సమావేశం జరుగనున్నది. శేరిలింగంపల్లి ముఖ్య నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో రేపు ఉదయం 10:30 గంటలకు బిఆర్ఎస్ భవన్ కు వచ్చి సభను విజయవంతం చేయగలరని విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో మిద్దెల మల్లా రెడ్డి, నిమ్మల శేఖర్ గౌడ్, జనార్దన్ గౌడ్, రాజు యాదవ్, ఉమేష్, పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ వారిపై దౌర్జన్యం చేసినవ్యక్తుల అరెస్ట్

### : డిఎస్పీ గంగా రెడ్డి.

నిర్మల్ సెప్టెంబర్ 23(తరణం బ్యూరో ) నిర్మల్ పట్టణం లో గణేష్ నిమర్జన శోభాయాత్ర సందర్భముగా పోలీసులపై దౌర్జన్యం చేసి చేయి చేసుకున్నందుకు డిఎస్పి గంగారెడ్డి తెలిపారు మంజులపూర్లొ శోభాయాత్ర వల్ల ట్రాఫిక్ జామ్ అవుతున్నదృశ్య గణేష్ మండలి సబ్యులకు అక్కడ ఉన్న కానిస్టేబుల్ చెప్పటం జరిగింది. గణేష్ మండలి వాళ్ళు వినకుండా, బందోబస్ట్ చేయుచున్న కానిస్టేబుల్ కి ఎదురుతిరగడం తో అట్టి విషయాన్ని పోలీస్ నిర్మల్ రూరల్ ఎస్ ఐ సాయి కుమార్ కి తెలియజేయడం తో అతను తన స్ట్రైకింగ్ పోర్స్ తో అక్కడికి చేరుకొని వారితో మాట్లాడుతుండగా కొందరు గణేష్ మండలి సబ్యులు మీది మీదికి వచ్చి అంతలో కొంత మంది పోలీస్ సిబ్బందిని నేట్టివేసా రని డి ఎస్పీ గంగారెడ్డి తెలిపారు అక్కడ ఉన్న స్ట్రైకింగ్ పోర్స్ సిబ్బంది అయిన సాయి శ్రవంతి అను కానిస్టేబుల్ ను గణేష్ మండలి సబ్యులు అయిన దర్శనం ముత్యం దర్శనం ప్రవీణ్ ,శ్రీ దేవా వినయ్మైల సంతోష్ కుమార్ ఊళ్లెంగా భోజన్న లు నెట్టి వేసి చేతులతో చెంప పై కొట్టినట్లు . సాయి శ్రవంత్ పిర్యాదు మేరకు నిర్మల్ రూరల్ఎస్ ఐ సాయి కుమార్ కేసు నమోదు మేరకు శనివారం జి . లింబాద్రి ఎస్ ఐ పై అందరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు డీఎస్పీ తెలిపారు

# అధికారుల స్పందించి చర్యలు చేపట్టాలి



ఒంటిమిట్ట సెప్టెంబర్ 23 తరణం విలేఖరి వైయస్సార్ కడప జిల్లా మండల కేంద్రమైన ఒంటిమిట్టలో సర్వేనెంబర్ 1459, 1460 లను ఆనుకొని ఉన్న 1472 సర్వే నెంబర్లు 68 సెంట్లు భూమి 1960వ సంవత్సరం నుండి నా అనగా షేక్ మహబూబ్ బాషా అనుబంధంలో ఉన్నదని 1980 లో మా అమ్మ పేరు మీదికి మార్చడం జరిగినదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తర్వాత అప్పటి కరణం మదర్ సాబు దగ్గరే అడంగల్ భూములకు సంబంధించిన డిపారాలు ఉండడంతో అతను మా అమ్మ పేరు మీద ఉన్న భూమిని అన్యాయంగా అక్రమముగా 1989 లో తన తమ్ముడు పేరు మీద మార్చుకున్నారని తెలిపారు. అది తెలిసిన మేము అతనిని వివరములు కోరగా చాలాసార్లు అడగగా మాపై గొడవలకు దిగి ఆ భూమి నాది అంటూ సిద్ధపటం కోర్టుకు వేయడం జరిగిందన్నారు. కేసు వేసి కోర్టుకు మమ్ములను తిప్పారు. అక్కడ కూడా మాకే న్యాయం జరగడంతో తిరిగి ఆ భూమిపై హైకోర్టుకు ఆపిల్ చేశారన్నారు. ఇప్పుడు హైకోర్టులో ఉన్న ఈ 68 సెంట్లు డీకేటి భూమిని చదును చేసి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి లోపల టెంకాయ, నేరేడు, సపోటా ఇలా రకాల చెట్లు వేసి అక్కడ ఒక ఫామ్ హౌస్ను నిర్మించబోతే కడప జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లగా, ఎస్పీ ఒంటిమిట్ట సీఐకి రెవెన్యూ సిబ్బందితో కలిసి ఈ కేసు పై విచారణ చేపట్టమని తెలపడం జరిగిందన్నారు. ఇరువురి వద్ద ఉన్న భూమికి సంబంధించిన పత్రాలను పరిశీలించిన మీదట హైకోర్టులో ఉన్న భూమిలో ఎటువంటి కట్టడాలు కానీ, నిర్మాణాలు కానీ చేయకూడదని ఇరువురికి మందలించి అక్రమ కట్టడాలు కట్టరాదని మండల మేజిస్ట్రేట్ నుండి నోటీసులు జారీ చేయడంతో ప్రస్తుతానికి పనులు చేయడం ఆపినారన్నారు. కానీ ఏదో ఒక టైం లో మరలా పనులు చేస్తున్నారని అక్కడ వాతావరణం చూస్తే తెలుస్తున్నదన్నారు. నేను అనగా షేక్ మహబూబ్ బాషా ఆ 68 సెంట్లు యొక్క అసలు వారసునిగా తెలియజేయడమేమనగా కోర్టు తీర్పు వచ్చేంతవరకు ఆ భూమిలో ఎటువంటి కట్టడం కానీ చేయరాదని వీలైనచో నాటిన చెట్లన్నిటిని తొలగించవలెనని మండల తాసిల్దార్ కి మరియు పంచాయతీ అధికారులకు తన విన్నపాన్ని తెలియజేశారు.

# వల్లూరు మండలలో ఇది మంచి ప్రభుత్వం

## కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



కమలాపురం, సెప్టెంబర్ 23(తరణం విలేఖరి)వల్లూరు మండలం, అంబవరం గ్రామ పంచాయతీలోని అంగన్వాడి పాఠశాల నందు మరియు కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి స్వచ్ఛతహీ సేవ కార్యక్రమములో భాగంగా చెట్లను నాటారు.అలాగే తోల్ల గంగనపల్లి గ్రామ సచివాలయం నందు జనసేనా పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కో ఆర్డినేటర్ ఇందిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి తో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి చెట్లను రక్షిస్తేనే మనకు భవిష్యత్తు వుంటుంది అని, ప్రతి ఒక్కరూ కూడా చెట్లను నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు.అంబవరం గ్రామ పంచాయతీలోని రోడ్లకు, డ్రైనేజీలకు 40 లక్షల నిధులను కేటాయించడం జరిగింది అని తెలియజేశారు. మన పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకుంటేనే మనం ఆరోగ్యంగా వుండగలమని, మన ఇండ్లు, మన వీధి, మన పల్లె ఇలా అనుకొని ప్రతి ఒక్కరూ కూడా బాధ్యత తీసుకొని పరిశుభ్రంగా వుంచుకుంటే దేశం అంతా కూడా ఆరోగ్యంగా ఉంటుంది అని తెలియజేశారు.అంబవరం గ్రామ పంచాయతీ సమీపంలో గల రైల్వేగేట్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు త్వరలోనేప్రారంభిస్తామనితాడిపత్రి జాతీయ ప్రధాన రహదారి నుండి అంబవరం వరకు రోడ్డు బాగోలేదని, రోడ్డు పనులకు అప్లికేషన్ పెట్టి వున్నామని తెలియజేశారు. ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2020 విజన్ పేరిట ప్రణాళికలు రూపొందించడం వల్లనే నేడు హైదరాబాద్ అంత డెవలప్ అయ్యింది అని అదే విధంగా, స్వర్ణాంధ్ర ఏ2047కార్యక్రమములో భాగంగా ప్రతి గ్రామానికి ఏమేమి కావాలి, అని ప్రజల దగ్గరి నుండే సర్వే ద్వారా తెలుసుకొని, ఆ ఊరిని డెవలప్ చేసే విధంగామాట్లాడి అప్పటికి అప్పుడే వాటికి పరిష్కారం చూపించిన ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి అంబవరం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం ! ఎందుకంటే అనే కార్యక్రమములో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో వున్న కూడా, ఒక వైపు అభివృద్ధి మరియు సంక్షేమాన్ని రెండు కళ్ళలాగా చూస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతోంది అని తెలిపారు. కమలాపురం నియోజకవర్గంలోని కొప్పర్తి ఇండస్ట్రీ కారిడార్ అభివృద్ధికి చంద్రబాబు నాయుడు సహకారముతో సెంట్రల్ గవర్నమెంట్ 2 వేల కోట్లు కేటాయించడం కడప జిల్లా అభివృద్ధికి పునాది అనితెలియజేశారు.ప్రభుత్వం ఏర్పడి 100 రోజులలోనే నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ తో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చెయ్యడంపింఛన్లు ఒకేసారి రూ. 1000 పెంచి రూ. 4000 ఇవ్వడం ఒక్కటైతే మొదటి నెల ఒక్కొక్కరికి రూ. 7000 లు చొప్పున, ఒకే రోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ. 4,408 కోట్లు పంపిణీ చెయ్యడం దేశంలోనే తిరుగులేని చరిత్ర. ప్రతి నెల ఒక్కటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం.పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం.ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారు. విజయవాడ నగరంవరదలలోవిలవిలలాడుతున్నప్పుడు, 10 రోజుల పాటు బస్సులో వుండి, నిద్రాహారాలు మాని, ప్రజలను ఓ తండ్రి లాగా ప్రజలనుకాపాడుకున్నారు చంద్రబాబు అని తెలియజేశారు.ఈ కార్యక్రమములో వల్లూరు మండల ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# జగన్ ఒక మూర్ఖుడు.. పరమ శాడిస్ట్

## 100 రోజుల కూటమి ప్రభుత్వపాలనపై

## ప్రజలకు కరపత్రాలు అందిస్తూ వివరించిన

## రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



నెల్లూరు సెప్టెంబర్ 23(తరణం బ్యూరో )జగన్ రాజకీయాలకే పనికిరాని ఒక మూర్ఖుడని, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన పరమ శాడిస్ట్ అంటూ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తీవ్రస్థాయిలో తనదైన శైలిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలన పూర్తయిన నేపథ్యంలో నెల్లూరు 9వ డివిజన్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులతో కలిసి మంత్రి నిర్వహించారు. డివిజన్కు విచ్చేసిన మంత్రి నారాయణకు అడుగడుగునా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పూలవర్షంతో స్వాగతం పలికారు. ఈ క్రమంలో డివిజన్లోని ప్రతి ఇంటికి వెళ్లిన మంత్రి నారాయణ ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను అందజేసి వారితో ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. తమ ఇంటి వద్దకు వచ్చిన మంత్రికి ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతూ తమ సమస్యలను విన్నవించుకుని... కూటమి ప్రభుత్వం వచ్చాక చేపట్టిన పనులను మెచ్చుకుంటూ... మంత్రి నారాయణ పనితీరును అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. గతంలో వైసీపీ నిరంకుశత్వపాలనతో రాష్ట్రంలో ఖజానా ఖాళీ చేసిందని మండిపడ్డారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా వ్యూహాత్మకంగా సీఎం చంద్రబాబునాయుడు పరిపాలన సాగిస్తున్నారని కొనియాడారు. ఈ క్రమంలో గడిచిన 100 రోజుల్లో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేశామని చెప్పారు. ఇది మంచి ప్రభుత్వం అనే ఓ కార్యక్రమాన్ని చేపట్టి ఈ రోజుల పాలనలో ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు వివరిస్తుంటే వారి ఆనందానికి హద్దుల్లేకుండాపోతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. అయితే గతంలో నిరంకుశత్వపాలనతో వ్యవహరించిన జగన్కు ప్రజలు సరైన బుద్ధి చెప్పారన్నారు. పేదోడి కడుపు దగ్గర భోజనం తీసినందుకు రాజకీయభవిష్యత్తే లేకుండాపోయిందని ఎద్దేవా చేశారు. అసలు జగన్ ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారంటే ప్రజలకు అతనిపై ఉన్న ద్వేషం ఏంటో అర్థమవుతుందని చెప్పారు. జగన్ రాజకీయాలకే పనికిరాని ఒక మూర్ఖుడు.. పరమ శాడిస్ట్ అని తనదైన శైలిలో తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆపరేషన్ బుడమేరు స్టార్ట్ విజయవాడలో జరిగిన విపత్తును దృష్టిలో ఉంచుకుని ఆపరేషన్ బుడమేరును స్టార్ట్ చేశామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. వరదల కారణంగా ఎంతో నష్టం జరిగిందని విచారం వ్యక్తం చేశారు. ఆ సమయంలో ప్రజలను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబునాయుడు మరెంతో శ్రమించారని కొనియాడారు. ప్రధానంగా ఆక్రమణల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో వాటన్నింటినీ తొలగించేందుకు ఆపరేషన్ బుడమేరును స్టార్ట్ చేశామని చెప్పారు. ప్రభుత్వ, ప్రకృతి వనరులను ఆక్రమించుకున్న స్థలాలను త్వరలో క్లియర్ చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో ఎంతటి పెద్దవారు ఉన్నా ఉపేక్షించేది లేదని మీకై మీరు ఖాళీ చేస్తే సంతోషిస్తామని చెప్పారు. గతంలో నెల్లూరులో కూడా స్వర్ణాలచెరువు పొంగి లోతట్టుప్రాంతాలు మునగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఆ సమయంలో చంద్రబాబునాయుడు ఇక్కడే ఉండి సహాయకచర్యలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. నెల్లూరులో కూడా ఆక్రమణల తొలగింపు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశిస్తున్నట్లు చెప్పారు. ఏదేమైనా కూటమి ప్రభుత్వానికి ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్దే లక్ష్యమని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. 100 రోజుల పాలనలోనే ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వంకూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అధికారం చేపట్టిన తొలి 100 రోజుల్లోనే ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పనులు చేపట్టినందుకు సంతోషంగా ఉందని ప్రజలు చెబుతున్నారని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సుపరిపాలన అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమాలోచనలతో పని చేస్తున్నారని మంత్రి తెలియజేశారు. ఇందులో భాగంగా పెన్షన్ల విషయంలో చెప్పిన మాట ప్రకారం రూ.3000 పింఛన్ను రూ.4000లకు చేశారని, దివ్యాంగులకు ఏకంగా రూ.6000 పెన్షన్ నగదు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా కూటమి ప్రభుత్వం పెన్షన్ల విషయంలో చాలా మేలు చేసిందని ప్రజలు ఆనందంగా ఉన్నారని చెప్పారు. అలాగే ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న వారి కోసం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 16437 మందికి ఉపాధి కల్పించేవిధంగా చర్యలు తీసుకున్నామన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ.1674 కోట్ల నిధులను రైతులకు ఇవ్వడం జరిగిందని చెప్పారు. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసి అభివృద్ధిని మరచిపోతే... కూటమి ప్రభుత్వం రాగానే రూ.1452 కోట్లు పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు తీయిస్తున్నామన్నారు. మరో నాలుగు నెలల్లో కేంద్రప్రభుత్వం నుంచి మరికొంత మ్యాచింగ్ ఫండ్ వస్తుందని చెప్పారు. దీంతో స్థానికసంస్థల ప్రజాప్రతినిధులు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలియజేశారు. పేదవాడు 5 రూపాయలకే కడుపునిండా భోజనం చేసే అన్నక్యాంటీన్లను మూయించి పేదల నోటికాడ కూడు తీయించిన శాపమే కొట్టి జగన్కు 11 సీట్లకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. అలాంటి కూటమి ప్రభుత్వం రాగానే పేదలను దృష్టిలో పెట్టుకుని చెప్పిన మాట ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్నక్యాంటీన్లను రీఓపెన్ చేశామని తెలియజేశారు. టీడీపీ మీద కోపంతో శాడిస్ట్, సైకోగా మారిన జగన్ పేరు మార్చుకోవచ్చు కదా అంటూ తనదైన శైలిలో ఛలోక్తులు విసిరారు. కూటమి ప్రభుత్వం రాగానే ప్రజలకు నష్టం సమకూర్చే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశామని చెప్పారు. విజయవాడ నగరంలో గత 200 సంవత్సరాల్లో ఎప్పుడు లేనంతగా వరదలు రావడంతో నష్టం చేకూరుందన్నారు. పరిమితికి మించి బుడమేరుకు వరదనీరు రావడంతో మూడు చోట్ల గండి పడడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. అయితే ఎక్కడ కూడా వెనకడుగేయకుండా సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయిలో ఉండి సహాయ చర్యలు చేపట్టారని చెప్పారు. గతంలో జగన్మోహన్రెడ్డి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన దాఖలాలు లేవని మండిపడ్డారు. జగన్ పాలనలో రాజ్యసభ్యులు సీఎం చాంబర్కు వెళ్లలేని పరిస్థితి ఉండేదన్నారు. కానీ ప్రస్తుతం సీఎం చంద్రబాబునాయుడు సమయపాలన పాటిస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. టీటీడీ విషయంలో రివర్స్ టెండరింగ్ ద్వారా సర్వం నాశనం చేశారని మండిపడ్డారు. ప్రస్తుతం రివర్స్టెండరింగ్ విధానాన్ని కూడా రద్దు చేయడం జరిగిందని చెప్పారు. మున్సిపల్ శాఖకు రావాల్సిన నిధులన్నీ జగన్ డైవర్ట్ చేసి ఖజానాను ఖాళీ చేశారని మండిపడ్డారు.అనంతరం కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజతో పాటు పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీడీపీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మైకా పోరంబోకు భూమి ని పట్టాదారు పాసు పుస్తకాలు రద్దు చేయాలి

## తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ కు

## వినతి పత్రం అందజేసిన

## అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు

## డిపి పోలయ్య







నెల్లూరు సెప్టెంబర్ 23(తరణం బ్యూరో )మైకా పోరంబోకు భూమిని అక్రమంగా ఇచ్చారని, ఆ భూమిని తిరిగి యానాదులకు పంచాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు డీపీ పోలయ్య డిమాండ్ చేశారు.సైదాపురంలోని రెవెన్యూ కార్యాలయం వద్ద వారు నిరసన చేపట్టారు.అనంతరం తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.సైదాపురంలోని రెవెన్యూ కార్యాలయంవద్ద అఖిల భారత రైతు కూలీ సంఘం అధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. స్థానిక తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు డీపీ పోలయ్య తదితరులు వినతిపత్రం అందించి పట్టా రద్దు చేసి పేదలకు పంచాలని కోరారు. అనంతరం డీపీ పోలయ్య మాట్లాడుతూ.. జోగిపల్లి గ్రామానికి చెందిన మేకల శ్రీదేవికి అక్రమంగా ఎనిమిది ఎకరాల ఎనిమిది సెంట్ల మైకా పోరంబోకు భూమికి ఇచ్చిన పట్టాదారు పాసు పుస్తకాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆ భూములను యానాదులకు పంపిణీ చేయాలని ఆయన వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పందిటి వెంకటయ్య, శీనయ్య, ప్రగతిశీల మహిళా సంఘం మమత, గడ్డం రమణమ్మ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## ఐదు రూపాయలకే రుచికరమైన టిఫెన్, భోజనం

## రాష్ట్రంలో ఎవరు ఆకలి కేకలతో అలమటించకూడదు

## రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



అన్నమయ్య సెప్టెంబర్ 23 (తరణం బ్యూరో)రాష్ట్రంలో ఎవరు ఆకలితో అలమటించకుండా పేదల కడుపు నింపాలనదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్ ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....పేదవారి ఆకలి తీర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం తిరిగి అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందన్నారు.గతంలో అన్న క్యాంటీన్లకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని అలాంటి అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం తీసివేయడం జరిగిందన్నారు. తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలు, కూలీల కడుపు నింపడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి విడతలో 100 క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 75 అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంటీన్లలో రూ.5కే ఉదయం ఇడ్లీ, పూరి, ఉప్మా, పొంగల్, చట్నీ, సాంబార్, లంచ్- డిన్నర్లో అన్నం, కూర, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి ఇస్తారన్నారు.దినసరి కూలీలు, పరిశ్రమలలో పనిచే వారికి అనుగుణంగా రూ.5 లకే రుచికరమైన బోజనం పెట్టడం ప్రతి ఒక్కరు గర్వించదగ్గ విషయమహన్నారు.ప్రతి క్యాంటీన్ వద్ద పూటకి 400 మందికి, రోజుకి 1200 మందికి టిఫిన్, మద్యాహ్నం , రాత్రి పూట భోజనం ఉంటుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలు ఎవరు ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని దీంతో ప్రతి పేదవాడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. ఇకనుంచి రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి కేకలనేటివి ఉండవన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

24.09_Thur-Tharanam 1-8.qxd 9/23/2024 6:25 PM Page 8



# ఎంతమంది నన్ను టెంప్ట్ చేసినా... నేను రెచ్చిపోను

### అటు రాష్ట్రం, ఇటు నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధే నా లక్ష్యం
### రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళుతున్న సీఎం చంద్రబాబునాయుడు
### పిచ్చితుగ్లక్ పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్
### మంత్రి నారాయణ



నెల్లూరు సెప్టెంబర్ 23(తరణం బ్యూరో )కొంతమంది నన్ను టెక్ట్ చేయాలనిచూస్తున్నారని, అలాంటి వారి మాటలకునేను రెచ్చిపోనని, ఆ అవసరం కూడా నాకు లేదని, చట్టాలు ఉన్నాయి వాటి పనిఅవి చేసుకుని పోతాయని సుతిమెత్తగాకొందరికీ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తనదైన శైలీలోహితబోధ చేశారు. నెల్లూరు 52వ డివిజన్ రంగనాయకులపేటలోని రైలువీధి, తదితరప్రాంతాల్లో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి మంత్రినారాయణ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టారు. డివిజన్కు విచ్చేసినమంత్రికి స్థానిక నాయకులు, ప్రజలుపూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికారు.అడుగడుగునా శాలువాలు, పూలమాలలతోసత్కరించారు. డివిజన్లో లో ఇళ్ల వద్దకు వెళ్లినమంత్రి ప్రజలకు కరపత్రాలను అందజేసి వారితోఆప్యాయంగా మాట్లాడారు. సమస్యలేమైనాఉంటే అక్కడికక్కడే పరిష్కరించేలా కమిషనర్సూర్యతేజను ఆదేశించరు. ప్రజలతోమాట్లాడుతూ, పలకరిస్తూ, పెద్దలయోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ... మంత్రినారాయణ పర్యటన డివిజన్లో ఉత్సాహంగా కొనసాగింది.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలన 100 రోజులు పూర్తయిన క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజలకు చేసిన మేలేంటో తెలియజేస్తున్నామని చెప్పారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వపరిపాలన ఉంటుందన్నారు.తిరుమల లడ్డు విషయంలో వాడాల్సిననెయ్యి కాకుండా వేరే వాటిని వినియోగించారనిల్యాబ్లో టెస్టు చేయించి ప్రత్యేకంగా ప్రభుత్వంద్వారా సిట్ వేయించి విచారణ చేపడుతున్నట్లుతెలియజేశారు. ప్రజాస్వామ్యంలో ఉన్నప్రజాప్రతినిధులు అసెంబ్లీలో చట్టాలు చేసినతర్వాత ఇచ్చే జీవోలకు అనుగుణంగా పనిచేయాల్సి ఉంటుందని, ఇది ఎవరికైనా వర్తిస్తుందనిచెప్పారు. అయితే పిచ్చితుగ్లక్ పాలన చేసిన జగన్ తమకు వ్యతిరేకంగా 13 జీవోలు ఇచ్చిందని,కానీ ఆ విషయమై కోర్టుకు వెళ్లడం తమకున్యాయం జరిగిందన్నారు. చట్టపరంగా నిర్వహించేవరైనా ఎలాంటి సంస్థలనైనా, ఇన్సిస్ట్యూట్లైనానడుపుకోవచ్చని తెలిపారు. గతంలో వారుఎలా వ్యవహరించినప్పటికీ... ప్రస్తుతం మనంఎలాంటి కుట్రద్వేషాలు లేకుండా ఉండాలనితానెప్పుడు టీడీపీ శ్రేణులకు సూచిస్తున్నానన్నారు.స్వచ్ఛమైన నెల్లూరును ప్రశాంతంగా అభివృద్ధిచేసి చూపించడమే తన ధ్యేయమని తెలిపారు.సింహపురి ప్రజల రుణంతీర్చుకోలేనిదన్నారు. వారి అభిష్టం మేరకుగతంలో తాను పర్యటించని ప్రదేశాల్లో ప్రస్తుతంతిరుగుతూ ప్రజలకు ఏమి కావాలో ఆ పనులనువెంటనే చేయించేలా అధికారులను ఆదేశిస్తున్నట్లుచెప్పారు. ఈ ప్రాంతాల్లో ప్రధానంగా డ్రైనేజీలోసిల్ట్ తీయించమని ప్రజలు కోరడంతో ఆమేరకు చర్యలు చేపడుతున్నామన్నారు.అసలు అండర్గ్రౌండ్ డ్రైనేజీ పూర్తయి ఉంటేఇలాంటి సమస్యలే ఉండవన్నారు. 2014-19టీడీపీ ప్రభుత్వహయాంలో రూ.550 కోట్లతోఅండర్గ్రౌండ్ డ్రైనేజీకి శ్రీకారం చుట్టి దాదాపు90 శాతం మేర పనులు పూర్తిచేయించామని,కానీ గత ఐదేళ్లలో చెత్తపరిపాలన చేసిన వైసీపీమిగిలిన 10 శాతం పనులు చేపట్టలేకపోయిందనిమండిపడ్డారు. అతిత్వరలో సంగం బ్యారేజినుంచి స్వచ్ఛమైన తాగునీరు ప్రజల ఇంటివద్దకు తీసుకునిరావడంతో పాటు నాణ్యతగా అండర్ గ్రౌండ్ సైతం అందుబాటులోకి తెచ్చేందుకుచర్యలు చేపట్టామని, ఆ మేరకు అర్బన్ అథారిటీనుంచి రూ.15 కోట్లు, తాగునీటి పథకం కోసంమరో రూ.3 కోట్ల నిధులు చెల్లించామని మంత్రి తెలియజేశారు.

# 2029ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

### భవిష్యత్తులో వైసిపి కనుమరుగు
### సూపర్ సిక్స్ అమలు చేయడంలో టిడిపి ప్రభుత్వం విఫలం
### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ తులసి రెడ్డి
### కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తా
### జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి
### కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన అధ్యక్షుడు గాజుల భాస్కర్




అన్నమయ్య సెప్టెంబర్ 23( తరణం బ్యూరో)రాష్ట్రంలో 2029 లో జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలో ఆదివారం నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభవిష్యత్తులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు.రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలోకాంగ్రెస్ పార్టీ సత్తా చాటడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.గత అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంపై దృష్టి సారించకుండా ఇతర పార్టీలను విమర్శించడంతో కాలం వెళ్ళదీస్తున్నారన్నారు. అధికారం చేపట్టి వంద రోజులు పూర్తయినసూపర్ సిక్స్ లో పెన్షన్ల పెంపు ఒక్క హామీ మాత్రమే నెరవేర్చడం దారుణం అన్నారు.ఈ విషయాలన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు.రాబోవు కాలంలోటిడిపికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పుతారన్నారు . అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారం చేసిన గాజుల భాస్కర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాననితెలిపారు. అదే విధంగా అన్నమయ్య జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడుగా పని చేయాలన్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోటిడిపి వైసిపి ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీఅనుసరించే విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.తద్వారా దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిలారెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పలు జిల్లాల పార్టీ అధ్యక్షులు,పలు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,మాజీ డిసిసి అధ్యక్షుడు అల్లా బకాష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అమీర్,చెన్న కృష్ణ ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలురియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించిన జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

### రాయల సీమ కు సాగు, తాగు నీరు అందిస్తాం
### వచ్చే నెల నుండి పనులు మొదలు పెట్టి వచ్చే సీజన్ కు పూర్తి చేస్తాం
### గత ఐదేళ్ళ లో ప్రాజెక్టులన్ని తిరో గమనంలోకి వెళ్లాయి.



మదనపల్లి సెప్టెంబర్ 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చడానికి ఉద్దేశించిన సమ్మర్ స్టోరేజీల పనుల పురోగతి పై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సోమవారం మదనపల్లి పట్టణం చిప్పిలి సమ్మర్ స్టోరేజి ట్యాంక్ పరిశీలన కు వచ్చిన మంత్రికి టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే దుశ్యాలువ, పుష్ప గుచ్చం, పూల మాల లతో సన్మానించారు. తంబళ్లపల్లి, మదనపల్లి మరియు కుప్పం నియోజక వర్గాల లో ఆయన పర్యటించి సాగునీటి కాలువలు, పనులు పురోగతి, పెండింగ్ పనులు ను వాటి ని పూర్తి చేయడానికి చేపట్ట వలసిన పనులు పైన పరిశీలన చేయడం జరిగింది. ఇందులో భాగంగా మదనపల్లి పట్టణం లోని రెండు లక్షలు జనాభా తాగునీటి అవసరాలు తీర్చడానికి నిర్మించిన రెండు సమ్మర్ స్టోరేజి ట్యాంక్ ల పురోగతి పైన, అసంపూర్తి గా వున్న పనులు పూర్తి చేయడానికి గాను అంచనాలు పైన సంబంధిత అధికారులతో సమీక్షించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ల ను హంద్రీ నీవా జలాల తో నింపి పుర ప్రజల దాహార్తి ని శాశ్వతంగా తీర్చడానికి ప్రభుత్వం కట్టు బడి ఉందన్నారు. అలాగే నియోజకవర్గం శాసన సభ్యులు షాజహాన్ బాషా, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామ్ చిన బాబు లు రెండు సమ్మర్ స్టోరేజి ల అవసరం, ఆవశ్యకత ను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ రాయల సీమ కు సాగు, తాగు నీరు అందిస్తామన్నారు. గత వైకాపా ఐదేళ్ళ పాలన లో ప్రాజెక్టు ల తిరోగమనం దిశగా వెళ్ళాయన్నారు. ఇందుకు నిదర్శనం హంద్రీ నీవా ప్రాజెక్టు పనులేనన్నారు. 3850 క్యూసెక్కుల సామర్థ్యంతో నీరు తీసుకురావడానికి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుడితే, గత ప్రభుత్వం దాన్ని సద్వినియోగం చేసుకోలేని పరిస్థితే వారి వైపాల్యానికి నిదర్శనం అన్నారు. కనీసం 1800 క్యూసెక్కుల నీటిని కూడా ఉపయోగించుకోలేని పరిస్థితి గత ప్రభుత్వ అసమర్థతకు నిదర్శమని విమర్శించారు.హంద్రీనీవా మెయిన్ కెనాల్ నుంచి పుంగనూరు బ్రాంచ్ కెనాల్ కు చుక్క నీరు అందలేదంటే జగన్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన వైఫల్యానికి అర్థం పడుతోందని నిప్పులు చెరిగారు.గత ప్రభుత్వం చేసిన తప్పులు నేడు మనకు శాపం గా మారిందన్నారు. ప్రాజెక్టు ల్లో పెండింగ్ పనులు పూర్తి చేయక పోగా, ఇసుక దోపిడీ మాత్రం యదేచ్ఛగా చేశారని ఆరోపించారు. లికేజి లను అరికట్టడానికి లైనింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే నెల నుండే ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టి, వచ్చే సీజన్ కల్లా పూర్తి చేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, తహసీల్దార్ ఖాజాబీ, వివిధ శాఖల ప్రభుత్వాధికారులు, టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ రాజు, నాయకులు దొరస్వామి నాయుడు, బండి అమర, రెడ్డి కుమార్, శంకర, ప్రసాద్, డాన్స్ రెడ్డెన్న, బొమ్మి శెట్టి పురుషోత్తం, యర్ర బల్లి వెంకట రమణ రెడ్డి, జంగాల శివరాం మరియు టీడీపీ జనసేన బీజేపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడప నగరంలో 2024 విజయదశమి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన మొట్టమొదటి కడప మహిళా ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి



కడప సెప్టంబర్ 23 (తరణం బ్యూరో )బీ -2024 భువనేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాల(విజయదశమి) కరపత్రాలు ఆవిష్కరించిన- కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డికైలాసపురి నవరాత్రి ఉత్సవాలలో టీటీడీ మన గుడి తరపున ప్రత్యేక ధార్మిక పూజా కార్యక్రమాలు ఏర్పాటు శ్రీనివాసులు రెడ్డి2024 కైలాసపురి భువనేశ్వరి నవరాత్రి ఉత్సవాలకు జిల్లా పోలీస్ యంత్రాంగం ద్వారా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేపిస్తామని మాధవి రెడ్డి గారు అన్నారు.హిందూ సాంప్రదాయాల పరిరక్షణకు మా ప్రభుత్వం పెద్దపీట వేసింది 03 అక్టోబర్ 2024 నుంచి 12 అక్టోబర్ 2024 వరకు భువనేశ్వరి దేవి నవరాత్రి మహోత్సవాలు 11 తేదీ సాయంత్రం సామూహిక లక్ష కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం, ప్రసాద వితరణ12 వ తేదీ విజయదశమి విశిష్ట పై ప్రవచనం, అన్నమాచార్య సంకీర్తనలు (అమ్మవారి సంకీర్తనలు), ప్రసాద వితరణ.తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ కడప జిల్లా శాఖ మనగుడి కార్యక్రమం ద్వారా 11,12 తేదీలలో తితిదే తరపున ధార్మిక కార్యక్రమాలు భువనేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ టి.గోపి బాబు తెలిపారు.కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు కేవీ సుబ్బయ్య, వెంకటసుబ్బయ్య, మల్లికార్జున రావు, శివ, వీర, మరియు టిడిపి ప్రజా ప్రతినిధులు శ్రీను, జయశంకర్, ఉక్కాయిపల్లి చల్మారెడ్డి పల్లె గ్రామ ప్రజలు పాల్గొన్నారు.సామూహిక లక్ష కుంకుమార్చనలో మహిళా భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు.


# పాస్ పోర్టు పోయినది

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అన్నమయ్య జిల్లా,
రాయచోటి పట్టణంలోని మహబూబ్ నగర్,
కొత్తపల్లిలో ఇంటి నెంబర్ 14/170- ఎ లో
నివాసం ఉంటున్న షేక్ అక్బర్ బాషా,
కుమారుడు షేక్ దర్బార్ బాష అను నా
T3488637 పాస్ పోర్టు రాయచోటి
పట్టణం చిత్తూరు రోడ్డు చెక్ పోస్ట్ వద్ద
పోయినది. ఎవరికైనా దొరికినచో పై
అడ్రస్ కు ఇవ్వగలరు.
మొబైల్ : 8121654263


PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.